
310 No. M. 2590 August 1930.




ప్రకాశకులు
ఎన్. మునుస్వామి మొదలియారు,
ోధిని కార్యాలయము సౌకార్ పేట, మదరాసు.

3

# ఆగస్టు విషయ సూచిక.

పేజీ నెం.


| | | |
|---|---|---|
| స్వదేశీ దీక్ష— | (సంపాదకీయము) | 81 |
| విన్నపము— | (హెచ్చరిక) | 83 |
| శ్రీ శివాజీ, మాలవ్యాజీ— | (చిత్రములు) | 86 |
| రసమంజరి— | (శ్రీ పి. అన్నాజీ శర్మ) | 87 |
| పూర్ణకుంభం— | (శ్రీ వాణీనాథ ఆనందజీ) | 88 |
| సోదరి వేదిత— | (శ్రీ ఆలూరు రామచంద్రయ్య, బి. ఏ.) | 90 |
| వేదాంతరహస్యములు— | (పద్యములు) | 94 |
| భగవంతుడు— | (శ్రీరామ కృష్ణపరమహంస) | 95 |
| మాతాపితృ సేవాఫలితము— | (శ్రీ లింగంగుంట శ్రీనివాస రావు) | 97 |
| మగవారి మనసు— | (శ్యామల లేఖలు) | 100 |
| గృహదీపిక— | (గృహోపయోగ విషయములు) | 103 |
| మాయలసరళి— | (నవలా భాగము) | 105 |
| బాలచంద్రుడు- | (శ్రీ చింతా దీక్షితులు, యల్. టి., శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి) | 113 |
| నవ్వుపువ్వులు- | (సచిత్ర హాస్యము) | 114 |
| నీతినిధి- | (పద్యములు) | 116 |
| ప్రపంచ విచిత్రవార్తలు- | (దేశదేశాల విషయములు) | 117 |
| దేశీయవార్తలు— | (భారతదేశ వార్తా సంగ్రహము) | 119 |



## పొడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలో కొంచె కొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహపొడ, మేహకారికపొడ తీటకురుపులు, మొదలగు యితరచర్మరోగములను ఖండించి మనస్సును రమింపచేయతగినదియును 3 దినములలో పై చెప్పినవ్యాధులను నివర్తి చేయదగినది. ఒక అవున్సు 0-4-0

## పండ్లపొడి.



ఈ చూర్ణములోకొంత యెత్తుకొని ఉదయములో పండ్లుశుద్ధి చేయుచు వచ్చిన దిగువచెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసనను పోగొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకలవిధ దంతరోగములు యావత్తున్న ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0.

12 డబ్బిలు 1-4-0   6 డబ్బిలు 0-10-0

ధనలక్ష్మి కంపెని, నెం. 6 వింకటేశ మొదలివీధి, సౌకార్పేట్, మద్రాసు.

శ్రీ

# ఆనందబోధిని.

సర్వ విషయముల చర్చజేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కనికల్ల నిజము తెలిసిన మనుజుడెపో నీతిపరుడు ॥

సంపుటము ౧. | మదరాసు ఆగస్టు ౧-౧౯౩౦ | సంచిక. 3

## స్వదేశీ దీక్ష

ఏ దేశముయొక్క యభివృద్ధియైనను పరిశ్రమలమీదనే యాధారపడి యుండును. యూరపు అమెరికా దేశములు సకలైశ్వర్యములతో తులదూగుచుండుటకు కారణము ఆయా ఖండముల యందలి వివిధపరిశ్రమలే యని నిరాఘాటముగ చెప్పవచ్చును.

భారతదేశము నానాటికిని తీసిపోవుచుండుటకు కారణము పరిశ్రమలు లేకపోవుచుండుటయె. పూర్వము మనదేశమందుండిన గృహపరిశ్రమలుకూడ నేడంతరించిపోయినవి. మచిలీపట్టణము, డక్కానగరములందలి మజిలినువ్యాపారము, ఢిల్లీ పంచపాత్రల పరిశ్రమ, విశాఖపట్టణము కటకములయందలి దంతపుపని, పెద్దాపురము కరీమ్‌గంజ్ చెప్పుల వ్యాపారము, ఇన్నియు నామమాత్రావశిష్టములై యున్నవి. పూర్వము భారతదేశము నేలుచుండిన మహారాజులు, మహారాణులు స్వదేశపరిశ్రమల కెంతయు ప్రోత్సాహ మొసంగుచుండెడివారు. ప్రభుత్వపోషణ మెంత యెక్కువయుండిన పరిశ్రమలంత యెక్కువగ విజృంభించుననుట నిర్వివాదాంశము. ఇంగ్లాండుదేశములో పరిశ్రమ లభివృద్ధి నందుటకు ఇంగ్లీషు ప్రభుత్వమెంతయు సహాయపడియున్నది. దేశమందలి పారిశ్రామికుల యభివృద్ధి నాసించి ఆప్రభుత్వము అనేక శాసనములను గావించినది. సరకుల విడుదలకొరకై ప్రత్యేకపు అవకాశములను గలిగించినది. వలయు సమయముల ఋణములను కూడ యేర్పాటుచేసియున్నది. అంతటి సహాయము చేయబట్టియే ఆదేశమందలి పరిశ్రమలంత ముందునకు రాగలిగెను.

భారతదేశము బ్రిటిషువారల క్రింద రెండువందలయేండ్లున్నది. దీనిఫలితమేమి? పరిశ్రమ లేవైన ముందునకువచ్చినవా? పరిశ్రమాభివృద్ధి నాసించి యేవైనను చట్టములు గావింపబడినవా? పారిశ్రామికులు ప్రభుత్వముకడనుండి తక్కువ వడ్డిమీద ధనసహాయమును బడయగలిగిరా? — ఏమియును లేదు. అట్టియెడనున పరిశ్రమ లెటులు ముందునకు రాగలవు?

మన పరిశ్రమ లభివృద్ధినందకుండుటకొక ప్రభుత్వమునే యనవలసినపని లేదు. భారతదేశీయులలో అభిమానముకొంత తక్కువయైయున్నది. బాగోగుల నొక మూలద్రోసి స్వదేశీ వస్తువనగనే అభిమానముతో కొనవలసిన భారతీయుడు తన దేశపు సామగ్రిని చూచినంతనే విమర్శించుటకు పూనుకొనుచున్నాడు. భారతీయ పారిశ్రామికులు తయారుచేయు వస్తువులు భారతీయులు కొనుచో స్వదేశీ పరిశ్రమ లేల అభివృద్ధికి రావు! అట్టి యభిమానము మనవారు నిత్యమును చూపుచుండవలయును.

ఇటీవల మదరాసు నగరమున స్వదేశీ సమితి యాజమాన్యమునజరిగియుండిన వస్త్రప్రదర్శనమును తిలకించువారికి పరిశ్రమలయెడ భారతీయు లెంతటి తక్కువ శ్రద్ధ వహింపుచున్నారో స్పష్టము కాగలదు. చెన్నరాష్ట్రమున కొలది పరిశ్రమలే యుండుట కడుంగడు శోచనీయము. నేడు భారతదేశమున విద్యలనభ్యసించుచున్న యువకులందరును యేదియో యొక యుద్యోగముచేయుట తోడనే సంతృప్తినందుచున్నారుగాని పరిశ్రమలందు ప్రవేశించి దేశాభ్యుదయమునకు పాటుపడెదమని తలంచుచుండుటలేదు. యువకులే పరిశ్రమలకు గడంగి దేశీయులకు వలయు సామగ్రి నంతటిని చేయగలుగుచో నేడు కోట్లకొలదిగ విదేశములకు పోవుచుండినధనము మనదేశముననే నిలువయుండును గదా.

హిందూదేశమున యెన్నియో రకముల గృహపరిశ్రమలున్నవి. వీటినికొలది సంస్కారపరచి వాడుకలోనికి దెచ్చినచో భారతదేశము సకలైశ్వర్యములతో తులదూగగలదు. ఈ యంశమును మనవారలు గమనింపకుండుట శోచనీయము. నేడు పోవుచున్న—చక్కెరకును, వస్త్రములకు 70 కోట్ల రూపాయలు, సిగరెట్లకు 4 కోట్ల రూపాయలు, మందులకు 6 కోట్ల రూపాయలను, విదేశములకు పోకుండులాగున యువకులారా! మీరేలచేయరు. రండు! మేల్కొనుడు! దేశ దారిద్ర్యమును పారద్రోలుటకు తగిన మార్గముల నరయుడు!

# విన్నపము.

సోదర సోదరీ మణులారా,

ప్రస్తుతకాలమున పత్రికలపై నభిమానముండుట ప్రతియొకనికిని అత్యంతావశ్యకము; ఏలనన నొకదేశము అభివృద్ధిని జెందవలయునన్న పత్రికలు ముఖ్యసాధనముగ నున్నవి. మఱియు పత్రికాభిమానము వలన విద్యాభివృద్ధి కలుగుచున్నది. ఏమాత్ర మక్షరజ్ఞానముండినను పత్రికను సులభముగ పఠింపవచ్చును. నాగరికము, భాగ్యము, మున్నగునవి నిండియున్న దేశములలో పత్రికాభిమానముండుటను మనము చూచుచున్నాము.

ఏదేని యొకగ్రంథమును చదివితిమేని అందుగల యొక విషయమును మాత్రమే గ్రహింపగలుగుదుము. కాని పత్రికాపఠనమున పలువిషయముల నెరుగవచ్చును. ఏదైన నొకదేశము క్షేమాభివృద్ధిని బొందుటకెట్టి కార్యముల నాచరింపవలయునన్న విషయమును ఆయాదేశపు పత్రికలు చర్చచేయుచున్నవి. ప్రపంచమునగల యితర దేశములలో సంచారముచేసి చూచిన యెడల ఆయాదేశములయొక్క ఆచార వ్యవహారములు పత్రికలమీద నెటులాధారపడియున్నదియు, బోధ కాగలదు. కాని ప్రతియొకరికిని ప్రపంచపర్యటనము దుస్సాధ్యముగదా!

అట్టివారు పత్రికల జదువుటవలననే ప్రపంచమునజరుగు సకల విషయములను సులభముగ గ్రహింపగలుగుదురుగదా! సర్వవిధములను అభివృదిని బొందియున్న ఇంగ్లండు, జపాను మున్నగు దేశములలో నెంతటి పేదయైనను పత్రికనుచదువక యుండజాలడు. వంటవాడు, ఇంటిని శుభ్రముచేయు దాసి, చాకలి, మంగలి, మూటలుమోయునట్టి కూలి, తోటమాలి వీరుకూడ ప్రతిదినమును పత్రికను చదువకుండనుండజాలరు. ఏలన వీరికి దేశాభివృద్ధియందు ఆసక్తి మెండు. కాన "మనదేశవిషయము లెటులు జరుగుచున్నవి, మనమాతృదేశాభివృద్ధి కెట్టి యాటంకము లేక, అభివృద్ధి కనుకూలమగు విధమునవ్యవహారములు సాగుచున్నవా?" యను విషయముల నెరుగుటలో అభిలాషులై యుందురు. వారియొద్ద దేశాభిమానమును,

దేశభక్తియు మెండు. అందుచేతనే వారు ప్రతిదినమును పత్రికను చదువుటయె గాక దేశములోని ప్రతి పత్రికయునభివృద్ధి జెందవలయునన్న యభిప్రాయముతో వానిని యాదరించుచున్నారు. అందుచే వారు కీర్తిని, భాగ్యమును, బొందుచు ఉన్నతస్థితినందియున్నారు.

సర్వసాధారణముగ పత్రికలన్నియు మాతృదేశాభివృద్ధిని వాంఛించియే పాటు పడుచుండును. ఏదేని పత్రిక స్వలాభమునుగూర్చియే పాటుబడునేని, ఆపత్రికయు దేశవిషయముల జక్కగ బోధించినగాని లాభప్రదముకానేరదు. వేలకొలదిగ పత్రికలను ప్రచురించి పాఠకులకు బంపవలయుననిన నయ్యది సాధారణ విషయము గాదు; ఎంతో ద్రవ్యము వెచ్చింపవలయును.

మాతృదేశాభివృద్ధిని వాంఛించి సేవచేయుచున్నవారు అందుమూలమున తమ జీవనమును గడపుచున్నారనుట యొక లోపముగ భావింప బడదగినది గాదు. అది అగౌరవమునుగాని, పాపమునుగాని కలుగజేయునది గాజాలదు. వారి సేవమూలముననే దేశాభివృద్ధి యొనగూడుట ముఖ్యముగ పాటింప దగినది.

కాని మనదేశమున పత్రికాదరణ మెంతో వెనుకబడియున్నది. ఇదియే దేశాభివృద్ధికి అడ్డంకులుగ నున్న కారణములలో ముఖ్యమైనది. మఱియు మనదేశ మున ప్రచురింప బడుచున్న పత్రికలలో కొన్ని జాతిద్వేషమును కులద్వేషమును పెంపొందించు చుండుట శోచనీయము,


తమ దేశస్థితిగతులను బోధించుటకు దగినన్ని పత్రికలు దేశమున లేకపో వుట యొక గొప్పలోపము. కాని యిందుకు ప్రజలలో పత్రికాభిమానము లేకపోవు టయే యొక ముఖ్యకారణము. ఈ విషయమై పామరులను నిందించుట పాడిగాదు. కళాశాలలో విద్య నభ్యసించి పట్టముల బడసినవారే పత్రికల నభిమానించుట లేదన్న ఇక మిగిలినవారి సంగతి చెప్పనేల? వీరికి మాతృదేశ క్షేమమున నభిమా నము లేకబోవుటయే ఇందుకు ముఖ్యకారణము. "నాకు పత్రికను చదువుటకు అవకాశముండుటలేదు కాన నేను పత్రికను కొనుట వ్యర్థమేగదా!" యని నిస్సం కోచముగను బహిరంగముగను నుడువుచుందురు. ఇందెంతయు విపరీతము.

మఱియు నిట్టివారిలో కొందఱు "తెలుగు పేపర్లు చదువుటలో నాకేమాత్రం ఇంటెరెస్టు లేదు." అని నుడువుదురు. ఇది తననుగన్న తల్లితో మాట్లాడుటకు తన కిష్టము లేదన్నటులున్నది. మాతృభాషయందు వీరికెట్టి యాదరణ గలదో బోధపడు చున్నదిగదా! పామర జనమునకు జ్ఞానమును బోధించి పత్రికాప్రయోజనమును వారి కెరుకజేయునట్టి శక్తిసంపన్నులైన పట్టధారులగు వీరు, పత్రికలను మాతృభాషను గూడ నిందించుటకు మొదలినచో నియ్యది ఎవరు చేసిన కర్మఫలమో తెలియకున్నది. ఇతర దేశములలో కలుగుచున్న విద్యాభివృద్ధి, ఆదేశవాసులకు దేశాభిమానము, భాషాభిమానము, మున్నగువానిని కలుగజేసి దేశపురోభివృద్ధికి కారణ భూతమగు చున్నది. మన దేశమునందో నటులగాక వేరుగనున్నది.

ఫల మాధుర్యము వలన వృక్షములయొక్క నిమ్నోన్నతముల నెరుగవచ్చును గదా! అటులే మన దేశమున బోధింపబడు విద్యయు, బోధింపబడురీతియే యిందులకు కారణమగును. విద్యార్జనయొక్క ముఖ్యభావము సేవకావృత్తియనియే మనలో చాలమందికి గలిగియున్నది. దీనిని సంపూర్ణముగ మనవారి మనస్సునుండి పారద్రోలవలెను. ఇప్పుడున్న విద్యాపద్ధతి ప్రతివిద్యావంతునిచేతను ఖండింపబడుచున్నది. కాననిది ప్రథమ కర్తవ్యము.

మన దేశమున నాంగ్లమునను దేశభాషలలోను పత్రికలు ప్రకటింప బడుచున్నవి. విద్యావంతుల కాంగ్లపత్రికలయందుగల యభిమానాదరములు తెలుగు పత్రికల యందుండుటలేదు. ఇందువలన మాతృభాష క్షీణదశను బొందుచున్నది. దేశీయులకు పునాది మాతృభాషయేగాన ప్రతివారును మాతృభాషను ప్రేమింపవలెను. అటుల చేయనియెడల మాతృభాష క్షీణించుట నిశ్చయము. జాతీయత నశించును. కాన విద్యావంతులందఱు నికనుండి మాతృదేశమును మాతృభాషను ఆదరింప వలయునని ప్రార్థించుచున్నాము.

## శ్రీ శివాజీఖడ్గము.



శ్రీ శివాజీ మహారాజు "భవానీ" ఖడ్గము సతారా నగరమున ఒకటికలదు. దీనిని తిలకించు నెడల సుఖప్రసవము సిద్ధించునని ఆ ప్రాంతప్రజలు తలంచెదరు. శ్రీ శివాజీ మహారాజు నామాక్షరములుగల ఖడ్గ మింకొకటి పూనా నివాసులు ఖాన్ బహదూర్ బోమాంజీ డి. పదంజీ గారి యధీనమునగలదు.

పండిత మదనమోహన మాలవ్యా.



శ్రీ పండిత మదనమోహన మాలవ్యాగారు అసెంబ్లీ సభ్యత్వమునకు రాజీనామా నొసగిన యనంతరము ఉత్తర హిందూస్థానమున స్వదేశీ ఉద్యమము విషయమై తీవ్రప్రచారమును గావించుచున్నారు.

# రసమంజరి.

(పి. అన్నాజీశర్మ.)

నిలచెను నమ్రుడై యవల నేలను వ్రాయుచు నీప్రియుండు నె
చ్చెలు లిటు నేడ్చుచుండిరి భుజించుట మానియు గన్నులుబ్బగా
జిలుకలు పంజరంబుల వచింపవు హాస్యరసోక్తులెల్ల నీ
చెలు విటులయ్యెనో కఠినచిత్త యికేనియు మాను మానమున్.

ఈ సుకుమారి కీవె ప్రియమిచ్చి చిరంబు కరంబు లాలనల్
జేసితివోయి! విప్రియము జేసితి విప్పుడు దైవికాన; నీ
యీసు సహింపగా దగని దెంతగ వేడినబోదు— నిశ్చయం-
బీ సఖి యెల్లు నెత్తి నిలపించెడు గాకతి దీనతన్ ఖలా!

వనటన్ గోమల లోలబాహులతికా పాశంబులంగట్టి మో
హన సౌధంబునుజేర్చి యాళిజన మధ్యంబందు దుశ్చేష్టలన్
గొనబాపట్కుల నెల్గు తొట్రుపడగా సూచించి 'యింకిట్టులే'
యని రోదించుచు గాంతవంచకునిధన్యాత్మున్-బ్రియున్-గొట్టెడున్.

చింతిలనేల నాకొరకు? చేరరె యేగినవారు క్రమ్మరన్
'కాంత! గడుంగృసించి'తని కన్నుల నీరిడి నేనంగన
త్యంతముగాదు బాష్పముల నాపుచు సిగ్గున గొంకుచూట్కి న
న్నంతయుజూచి భావి మరణస్మితమున్ వెలిబుచ్చె నవ్వునన్

ఇక నొక జామునేపుననో—యింకొక జాముననో—మరావలో—
సకుడ! దినాంతమందుననో చెయ్యన నీవిటు వత్తవంచు బా
ష్పకణ జళజ్ఝళోక్తుల నివారణ సేసె మనోహరుండు పో
వక చనదంచు నున్న శతవాసర గమ్యవిదేశ యానమున్.

(అమరుకానువాదం.)

# పూర్ణకుంభం.

శ్రీ వాణీనాథ ఆనందజీ.

మా మేష్టరుగారిని గురించి మీతో కొంచెం ముచ్చటించాలని వుందండి. ఆయన అసాధారణ శక్తి సంపన్నుడనుకోండేం. అలాంటి మహాపురుషుణ్ణిగురించి మీరుకూడా కొంచెం తప్పకుండా తెలుసుకోవలసిందే.

ఫస్టుక్లాసు జంఘాలరాయుడు. కాళ్లూ చేతులూ కూడా యినపదుడ్లే. చేతివ్రేళ్లు రూళ్ళ కర్రలే. 'హైజెనిక్ థియరీ'ని బట్టి తల సలిమిషీ ముద్దలాగు నున్నగా డెక్కిస్తాడు. కొంచెం, గోష్పాదమంత జుట్టుమాత్రం గాలికి విడిచి పెడతాడు. తలకాయ యెంతో వుండదు లెండి, జాడీ మెకం తలకాయంతుంటుంది. విశాల నేత్రాలే కాని కొంచెం మిడిగ్రుడ్లు. ముఖానికి యీ చివర నుంచి ఆ చివరకల్లా నోరే. క్రిందపెదిమె తుట్టపెదిమె. భేరీలాంటి కడుపు. పంతులు పరాని వేషానికేమీ లోపముండదు. మెళ్లో జపమాల కూడాను. గంధం అక్షతలు మహా ప్రస్ఫుటంగా ధరిస్తాడు. యెన్నితప్పినా వేష్టు కోటు మాత్రం తప్పదు. భోజనం అయింతరువాత చేతిలో గుప్పెడు ఆకులూ చెక్కలును. తుట్ట పెదిమిమీద తాంబూలం అవడంచేత చొంగ కారడం ఆయనతో సహజమై పోయింది లెండి. చత్వారంలేదుకాని, స్పెక్టికల్సు మాత్రం యిరవై నాలుగు గంటలూ అలా వుండవలసిందే. ఆయన్ని మించిన మేధాసంపన్నులు లోకంలో యెవరూ లేరనే ఆయన యూహ. ఏ పది దండయాత్రలు కొడితే నేంలెండి, పేసవక పోయినా 'స్కూలుఫైనలు' వాడే ఈమాత్రం పాండిత్యంలేకపోతే ఆయనకంత ధీమా యెందుకుంటుంది? ఆకారానికి, మనుష్యుల గుణగణాలికీ యేమి సంబంధంలేదన్నమాట సత్యమే. నేనేమో మహాఅందగాడినని, ఆయన యేదో వికారపురుషుడనీ కాదు. ఏ మనిషిని గురించైనా చెప్పాలిసి వచ్చినప్పుడు, అతని ఆకారాన్ని కూడా కొంచెం వర్ణించక తప్పదు. మీ రాయన్ను చూస్తే నే నేమీ అబద్ధం చెప్పలేదని మీకే తోస్తుంది. దీనితో మనకేంనిమిత్తం వుంది లెండి, ఆయన బుద్ధి విశేషతను గురించి మనం ముఖ్యంగా మాటలాడుకోవలసి వుంది.

పదిగంటలకు స్కూలుఅయితే, తప్పకుండా తొమ్మిదికే వెళతాడు. అందులో యేంతప్పుంది? 'ఫోర్తు' ఫారానికి జాగ్రఫీ ఈయన మొట్టమొదట పార్టుహేండు- బైపు మనిషి. మరీయన జాగ్రఫీ యెలా చెపుతాడని మీరడుగుతారేమో? పెద్ద పెద్ద వాళ్లు వ్రాసిన జాగ్రఫీ పుస్తకాలు లేవటండీ ఇదివరకు తాను ఫోర్తుఫారంక్లాసులో వ్రాసుకొన్న నోట్సులేవా? ఇవన్నీ వుండగా భయమెందుకండీ? మేధాసంపన్నుడు యే విషయాన్ననా గ్రహించడానికి యెంత సేపు పడుతుంది? ఒక్క జాగ్రఫీకే యేం ఖర్మం? 'థర్డు ఫారానికే' యింగ్లీషు చెప్పడానికి యేర్పరిచారు స్కూలు మేనేజరుగారు. క్లాసులోకి వస్తాడు, మేపు తెప్పించి వ్రేలాడగడతాడు. ప్రశ్నపరీక్ష మొదలు పెడతాడు. మేపులో అమెరికా వేపు చూపెడుతూ ఇండియాలో వంగరాష్ట్రమెక్కడ వుందిరా అని ఒక కుర్రవాడ్ని అడుగుతాడు. క్లాసులో కొంచెం చురుకైనవాడు లేచి 'యిదేమిటండీ మేష్టారూ, అమెరికా వేపు చూపెట్టి ఇండియా సంగతడుగుతారేమిటండి' అని అంటాడు. అలా అనడం తోనే పట్టరానంతకోపంవచ్చి, కళ్లింతంతచేసి రుద్రుడై పోతాడు. 'ఒరే రాస్కెల్ నోరుముయ్యి, నిన్నెవడడిగేడు?' అంటూ బెత్తం పుచ్చుకొని మీదకు వస్తాడు. 'నేనేమీ తప్పమాట అనలేదండీ' అని విద్యార్థి అనేటప్పటికల్లా, బెత్తంపుచ్చుకొని వాడిని దూదేకినట్టు యేకేస్తాడు, కుర్రాళంతా బుర్రలు వంచు

కొని లోలోన నవ్వుకుంటారు. 'క్లాసులో యెవరైనా సరే వంగదేశము యెక్కడుందో మేపులో చూపించండిరా, మీ రెంతమట్టుకు చదువుతున్నదీ తెలుస్తుంది' అంటాడు. ఎవడో నాబోటి కుంక ఒకడు లేస్తాడు. మేపులో పేర్లన్నీ చదువుతాడు. 'ఇదిగోనండీ మేష్టరూ, ఇక్కడ బెంగాలని వ్రాసి వుంది' అని చూపెడతాడు. ఒరే కుర్రాళ్లు, అదే అదే బెంగాలు, తెలిసిందా! ''బాగా జ్ఞాపకముంచుకోండి'' అని అంటాడు. జాగ్రఫీలో మేష్టరు అంతగా చెప్పవలసిందిలేదు. మీ అంతట మీరు మేపులు దగ్గరవుంచుకొని జాగ్రత్తగా యేయేదేశాలెక్కడున్నాయో, యేయే నదులెక్కడున్నాయో, గమనించ వలసివుంది. అటుతరువాత, మీ జాగ్రఫీ పుస్తకాలు దగ్గరవుంచుకొని 'వెరిఫై' చేసుకోవాలి. యేదెలాగున్నా జాగ్రఫీ మనకంత అవసరమైన 'సబ్జక్టు' కాదు. మన బుద్ధి విశేషతచేత దాన్ని యెలాగైనా యీడ్చేసెయ్యాలి, అని యిలాంటి అవకతవక లెక్చరు కొడతాడు. ఇదేనండి ఆయన జాగ్రఫీ పాఠము. ఇందువల్ల పిల్లలకేం బోధపడుతుందో మీరే ఆలోచించండి.

ఇక యింగ్లీషు పాఠం విషయమై చూద్దాము. స్కూలు యింకా నెల్లాళ్లకు తెరుస్తారనగానే ఆ యింగ్లీషు పుస్తకమేదో తెప్పిస్తాడు. ఈ చివర నుంచి ఆ చివరవరకు చదువుతాడు. ఎలా దీన్ని కుర్రాళ్లకు చెప్పడమా అని గాభరా పడతాడు. పాపం, అందులో ఒక్క ముక్కా అర్థంకాదు. అటూ ఇటూ తన్నుకొని యేలాగో గుడ్డి అర్థం యేదో తనలో తాను చేసుకుంటాడు. కాని కుర్రాళ్లకు యెలా చెప్పడమా అన్న జిజ్ఞాస యేదీపాలుపోదు! ఎక్కడనోట్సు దొరుకుతాయని తెలిసితే, అక్కడకు వ్రాసి తెప్పిస్తాడు. అవన్నీ కష్టపడి చదువుతాడు. 'వీళ్ల ముండమొయ్యా, వీళ్లకొక్కరికన్నా బ్రెయిన్సు లేవు. వీళ్లువ్రాసిందొక్కటీ అర్థంకాదేమి? అసలు పుస్తకంకంటే యివే కఠినంగా కనిపిస్తాయే! మరి కుర్రాళ్లు యెలా అర్థంచేసుకుంటున్నారో యేమిటో? ఆ రాముడు గాడున్నాడే, మా చెడ్డముండాకొడుకు. క్లాసులోకల్లా మహా చురుకయినవాడు. ఇది కాదుకదా, దీని తాతల్లాంటిందంతా పిండికొట్టేస్తాడు. పోనీ, వాడేదో చదువుకొని వూరుకుంటాడా? క్లాసులో ఫెడీలుని యేదో విషమప్రశ్న వేస్తాడు. నేను తన్నుకుచావాలి. యేంచెయ్యడానికీ పాలుపోదు. నాకెందుకొచ్చిందో యీ వెధవముండా యింగ్లీషుపాఠం! క్లాసులోకి వెళ్లేటప్పటికల్లా నాప్రాణాలు నిలువెల్లా యెగిరిపోతున్నాయికదా? తక్కిన వెధవలు, తంతానేమో అని భయంచేత నోరుమూసుకు పడుంటారు కాని, వీడా, యమముండాకొడుకు? రేచులా పట్టుకుంటాడుకదా? వాడు క్లాసులో నిలబడి యేదో అడగబోయేటప్పటికే నాకు వణుకొచ్చుకుంటుంది! పోనీ బి. డివిజనులోకిపోతే వీడు పోరు వదులుతుందేమో అనుకుంటే, యెలాగో ఒకలాగు మళ్లీ అక్కడికే సిద్ధమవుతాడే? నాకు చచ్చేచావు వచ్చింది వీడితో. అని ఇలాగు నిజంగా నిత్యం యేడుస్తూనే వుంటాడు. ఇక వాడు చెప్పేదేమిటీ. మనకుర్రాళ్లు నేర్చుకునేదేమిటి. మొట్టమొదట్లో వీణ్ణి యెవరైనా దగ్గిరికి రానిచ్చేవారా? ఈ కుంకకేమైనా కామరూపాలున్నాయా? ఇప్పుడు చూడండి? బియ్యే యల్టీలులు, యమ్మే యెల్టీలు వీడికి జోహారు చేస్తున్నారు. మేనేజర్నెలాగో బుట్టలో వేశేశాడు. ఇప్పుడంతా వీడిచిత్తం, వీడిరాజ్యం. వీడు చేస్తున్న దుర్నయాలివీ అవీ అని చెప్పడానికి వీలులేదు. కాని ఒక్కడూ నోరెత్తడే. వీడెంత చెపితే అంతా ఆ మేనేజరు ముండాకొడుక్కి! వాడుచూస్తే 'యెమ్మే ఆనర్సు' వీడు చూస్తే వట్టి చచ్చు- దద్దమ్మ! అయితేనేం, వీడ్ని చూస్తే వాడు పడిచస్తాడే. వాడికేమైనా తెలివితేటలేడిశాయా, అంటే పూజ్యం. రామరామ పూజ్యమండీ మరీ వాడెలా పేసయాడ్డో యీ ఆనర్సు! వీడు యే కుర్రాడి బుర్రయినా తీసెయ్యాలంటే వాడు తక్షణం చేసేస్తాడు. ఇది మంచీ, అది చెడ్డ, అది పాపము, ఇది పుణ్యమూ, అని యేమీ ఆలోచనా పాలోచనా లేనేలేదు. ఇలాంటి గురువులుండబట్టి మనవాళ్ల కిలాంటి చదువు లబ్బుతాయి.

# మహిళా ప్రపంచము.

## సోదరి నివేదిత

శ్రీ ఆలూరు రామచంద్రయ్య బి. ఏ.

మహానుభావు లెందరో లోకమునందు జన్మించిరి. తమ యావజ్జీవములను దేశాభివృద్ధికై వినియోగించి యశోవంతులైరి. అట్టివారిలో సోదరి నివేదితను పేర్కొన నగును. ఈమె హిందూదేశముపై జూపిన అభిమానము శ్లాఘ్యమైనది. తనకాలము నంతయు హిందూస్త్రీల శ్రేయోభివృద్ధికై ధారవోసినది. ఆధునిక స్త్రీయుద్యమములలోని మేలును సదా ఉగ్గడించుచుండెను; హిందువుల నాగరికతలు గుర్తెరిగి కీర్తించెను. వారి సేవకై మిక్కిలి పాటుపడెను.

1867 సం॥ అక్టోబరు నెల 28 వ తేది ఒక ఆంగ్లపాదిరికి నివేదిత జన్మించెను. ఆమె జన్మనామము మిస్ నోబిల్ తండ్రి నిష్కపటి. దయ, దాక్షిణ్యము, దీనులయెడ ఆదరణ మొదలగు సుగుణములుగల ధన్యుడు. కాబట్టి ఆతని గుణములన్నియు నోబిల్ కన్యకు అలవడె ననుటలో అతిశయ ముండదు. ఒకనాడు వారి యింటి కొక స్నేహితుడు వచ్చియుండెను. ఆయన నోబిలుకన్య ముఖవర్ఛస్సును వీక్షించి, యీయమ హిందూదేశీయుల మేలుకై పాటుపడగలదని నుడివెను. హిందువులన్న గౌరవభావముగల ఆ పాదిరి కీ మాటలు సంతసము గూర్చెను.

నోబిల్ కన్య శ్రద్ధతో విద్యనభ్యసించెను. చదువు ముగియగనే పరోపకార దీక్షగల యామె ఒక సంఘము స్థాపించెను. లండను నగరములో వింబిల్డన్ అను చోట నొక పాఠశాలను యేర్పరచెను. నూతన విధానముల విద్య గరపుచు, మనోవికాసమును సంపాదించుటకు యేర్పాట్లు గావింప నిశ్చయించెను.

ఈ సమయమున స్వామి వివేకానందులు లండనున కేతెంచి, తన జన్మభూమి యొక్క ఔన్నత్యమును గూర్చి చర్చింప నారంభించెను. అతనిని చూచుట కెందరో వచ్చిరి. నోబిల్ కన్యయు వచ్చెను. ప్రథమమున వారి యభిప్రాయములకును, తన

అభిప్రాయములకును భేదముండెను. కాని తుదకు ఆమెయే అతనికి ప్రధాన శిష్యురాలయ్యెను. స్త్రీలకు విద్య గఱపుటయందాయనకు సాయపడుదునని ఆమె వాగ్దత్తమొనర్చెను. 1898సం॥న హిందూదేశ శేవకై ఆమె యిండియాకు పయనమయ్యెను.

భారతభూమిని చేరిన కొంతకాలమామె దేశసంచారము చేయుచు ప్రాగ్దేశీయుల నాగరికతను. పారమార్థికజ్ఞానమును పరికించుచు, తుదకు కలకత్తాయందే నివసింప నిశ్చయించి ఆమె తన పేరును నివేదిత యని మార్చుకొనెను.

హిందు స్త్రీలకు సాయపడుటకు నిశ్చయించిన ఆమె, హిందూవైదిక కుటుంబముల మధ్య వసింప వలెను. ఆమె క్రయిస్తవురాలు కాబట్టి యిది కష్టసాధ్యముగ నుండెను. కాని తన ధైర్య సాహసాదులచే యెట్టకేలకు ఆమె యీ కష్టమును దాటగల్గెను. మొట్టమొదట ఆమెయింట పనిచేయుట కెవరును యిష్టపడలేదు. కాబట్టి ఆమెయే అన్నిపనులను చేసికొనుచు ఫలముల భక్షించుచు జీవించుచుండెను. ఆమె నివసించుచుండిన ప్రదేశ పరిసరములు మిక్కిలి అపరిశుభ్రముగ నుండెను. దానిని శుభ్రముగ నుంచుడని యెంత బ్రతిమాలినను, యిరుగు పొరుగువారు వినకుండిరి. కాబట్టి గత్యంతరములేక ఆమెయే ఆచోటును నిత్యమును శుభ్రముగనుంచ నారంభించెను. ఇట్లు ఆమె చేయుటనుచూచి సిగ్గుపడి జనులు ఆ పనిని తామే జేయుట కొప్పుకొనిరి.

ఆమె సత్కార్యములు నలుదెసలకును ఆమెకీర్తిని వెల్లడించెను. ఆమె పవిత్ర హృదము నిరాడంబర జీవితమును గాంచి మొదట పసిబిడ్డలును, పిమ్మట వారి తల్లులును ఆమె వద్దకు రామొదలిడిరి. నివేదితవారికి ప్రత్యేక పాఠశాలల నేర్పరచెను. అనాధ బాలికలును, వితంతువులును తమ కష్టసుఖముల నామెకు నివేదించుచుండిరి, కరుణార్ద్ర హృదయయగునామె వారికి సాయపడుచు, వారిని ఉపాధ్యాయినులుగ తరిబీదుచేయుచు, నివేదిత సోదరీ గృహమును స్థాపించెను. ఈ గృహమున కనేక యూరోపియనులు, అమెరికనులు వచ్చి, హిందువులగూర్చి సదభిప్రాయములతో వెళ్లుచుండిరి.

ఈ సమయమున కలకత్తాలో ప్లేగు ఆరంభమగుటచే, అనేకులు మరణించిరి. కొందరు యువకుల సహాయమున రోగుల కుపచారముల నల్పుచు, తన ప్రాణమునైనను సరకుగొనక, నివేదిత అనేకులను మృత్యుముఖమునుండి తప్పించెను.

1907 వ సం॥ తూర్పుబెంగాలునందు క్షామమును, వెల్లువలును, కల్గినవి. క్షుద్బాధ కోర్వలేక అనేకులు మరణించిరి. కొందరు యితర ప్రదేశములకు పారిపోయిరి, కొందరు నిలువనీడలేక వీధులవెంబడి తిరుగ నారంభించిరి. ఈ వార్తవినిన నివేదిత కన్నీరు గార్చెను. సంపన్న గ్రామమునకు వెళ్లి ధనసహాయముపొంది, క్షామ పీడతులను కాపాడెను.

ఈ కష్టములవలన ఆమె ఆరోగ్యము చెడి, తీవ్రమైన మలేరియా జ్వరము తగిలెను. ఆరోగ్యమైన చోటికిపోయి, దేహము బాగుచేసికొండని యెందరో వేడుకొనిరి. కాని ఆమె తనకు మొట్టమొదట నిలువనీడయిచ్చిన ఆనందును వదలుట కిష్టపడదాయెను.

పాపీ చిరాయుః సుకృతీ గతాయుః అను నట్లు సత్పురుషులు చాలకాలము జీవింపరు. నోబిల్ కన్య రుగ్మత అధికమైనందున ఆమెను డార్జిలింగునకు గొంపోయిరి. అచట కాలధర్మ్మడామెను గొంపోయెను. భూతదయాస్వరూపిణి నివేదిత మరణము అందరిని విచార సాగరమున ముంచివైచెను.

నివేదిత గొప్పకవయిత్రి. అమె శైలి మధురముగను, గంభీరముగను శోకరస ముట్టిపడునట్లుగను, అర్థయుతముగను ఒప్పారుచుండును. ఆమె రచనలను చదువువారామెయొక్క భావోద్రేకములనే అనుభవింతురు. ఆమె వ్రాసిన గ్రంథములలో ముఖ్యముగ పేర్కొనదగినది, (Well of Indian Life.). ఆమె గ్రంథములను చదివినవారికి ఆమె మనోబలము న్యాయబుద్ధి, పరోపకారచింత, పారమార్థికవిషయమునందామెకుగల జాత్సక్యము, ఆమెనిశ్చల భక్తి, విశదమగును.

వాక్చాతుర్యమునందును నివేదిత నిపుణ. ఆమె మృదు మధురస్వరముతో చర్చించునపుడు, నిశ్శబ్దమెల్లెడల వ్యాపించును. వినువారందరు తన్మయత్వము నొందెదరు.

హిందువుల జీవితరహస్యమును ఆమె చక్కగ పరామర్శించెను. భారతీయులు యితరులపై ఆధారపడు వాడుకనుండి తప్పించుకొనవలెననియు, ఆధునిక మార్గము ననుసరించి ప్రవర్తింపవలెననియు ఆమె బోధించెను. అన్యదేశీయుల నడవడులను గమనింపవలయునుగాని వారివలె తాము నుండరాదు అని ఆమె చెప్పెను.

భారత నారీమణుల నామె మిక్కిలి శ్లాఘించెను. భరతమాత ప్రేమ అగాధమై—పవిత్రమైనది. తాను ప్రేమించిన జీవముకొరకై నరకమునకైన పోవుట

కాామె నిశ్చయించును. ఆమె ప్రేమ లేనిదే మనము బ్రదుకజాలము. ఆమె ప్రేమను త్రెంపజాలము. అది నిర్మలమైనది. యెల్లప్పుడును రక్షించునది. మాతృప్రేమకు మించినప్రేమ మరియొండు కానరాదు. ఆమె నిర్మలభక్తి, దేవతాస్త్రీలను సదా జ్ఞాపకమునకు తెప్పించుచుండును.

‘భారతీయ భార్యలు సదా గృహమందే వసించుచు, తమభర్తల నామమే స్మరించుచు, సర్వము యీశ్వరమాయయని గ్రహించి, తమ భర్తలతోడి లోకమే తమదని భావింతురు. మానవు లందరును ఒక్కటే యను సూత్రము గ్రహించి, ఆకలిగొన్నవారి కన్నమిడుట, ధర్మకార్యములను చేయుట, యెట్టి ప్రతిఫలమును కోరకయే సదా ప్రేమించుట మొదలగునవి వారికి పెట్టని భూషణములు.’

‘భారతనారి గృహకృత్యములను చక్కగ నిర్వర్తింప గలదు. సంస్కృత కావ్యముల నర్థముచేసికొనగలదు. కొన్నిసమయములందు వాటిని పఠించు శక్తియు గలదు. ఆమెకు మాయయన నేమియో నిర్వాణ మన నేమియో చక్కగ తెలియును. ముక్తికై సర్వమును త్యజింప సిద్ధపడును. భారతనారి చదువను, వ్రాయను, నేర్చుటతో తృప్తి పడరాదు. సద్గుణములకు తోడు, స్వదేశాభిమానము, తమ దేశమునకు అందలి జనులకు తనకుగల బాధ్యత, మొదలగు విషయములగూర్చి శిక్షను పొందవలెను.’

భారతభూమి, దాని చరిత్ర దాని పాండిత్యము, దాని కళానైపుణ్యమును గూర్చి, నివేదిత సదా కీర్తించుచుండెను. శిల్పము, చిత్రలేఖనము, గానము మొదలగు లలిత కళలను భారతీయాంగనలు పెంపొందింప వలెనని ఆమె అభిప్రాయము.

నివేదిత భారత దేశమునకు పెట్టని దీపము. ఆమె నిరంతర కృషివలన మన దేశమందు జాతీయాభిమాన ముదయించినది. ఆమె సేవ, దీక్షాపరత ఎల్లరకును ఆదర్శముగ నుండుగాక.

# వేదాంత రహస్యములు.

జీవు జంపువెల్ల శివభక్తుదప్పుట
జీవు నరసిచూడ శివుడు గాడె
జీవుడు శివుడంచు సిద్ధంబు దెలియరో
విశ్వదాభిరామ వినుర వేమ.

ఆత్మజీవమందె నతిశూన్యముగ జూచి
దేహమాత్మయందె తేటపరచి
యాత్మనెందుజూడ నతడెపో బ్రహ్మంబు
విశ్వదాభిరామ వినుర వేమ.

తన్ను దెలియువారు దైవజ్ఞులెంతయు
నిన్ను దెలువ లేని నిలువరైరి;
మాయ దెలువకున్న మంటపాలైరయా
విశ్వదాభిరామ వినుర వేమ.

పికము వనములోన విలసిల్ల బలికిన
భంగి, ప్రాజ్ఞజనుల పలుకు గులుకు
కాకికూతబోలు కర్మబంధులకూత
విశ్వదాభిరామ వినుర వేమ.

ఏమిగొంచువచ్చె నేమిదా గొనిపోవు
బుట్టువేళ నరుడు గిట్టువేళ;—
ధనము లెచటికేగు దానేగునెచటికి
విశ్వదాభిరామ వినుర వేమ.

ఆస గోసివైచి యనలంబు జల్లార్చి
గోచి బిగియగట్టి కోపమడచి
యాసవిడచెనేని యతడె దా యోగిరా
విశ్వదాభిరామ వినుర వేమ.

జ్ఞానమెన్న గురువు జ్ఞానహీనముబుద్ధి
రెంటి సందు రెమ్మ రేచునపుడు
రెమ్మదలిసెనేని రెండొకరూపురా
విశ్వదాభిరామ వినుర వేమ.

సకలాకారు డనంతుడు
సకలాత్మలయందు సర్వసాక్షియుదానై
సకలమున నిర్వికారుం
డకలంకస్థితిని బ్రహ్మమనబడు వేమా.

లేదులేదన్నను లేదులేనే లేదు
కాదుకాదటన్న గానె కాదు
తోడుతోడనినను దోడనే తోడౌను
విశ్వదాభిరామ వినుర వేమ.

గురువు తానయినను హరునిదాజూపును
బ్రహ్మలోకమతడు పారజూపు
శిష్యు నరసిపట్టి చీకటిబాపురా
విశ్వదాభిరామ వినుర వేమ.

పుట్టిచచ్చు నరుడు పూర్వమే మెరుగక
బట్టబయలనుండి భ్రమసియపుడ
తెలివి విడచిభూమి దిరుగగనేటికి
విశ్వదాభిరామ వినుర వేమ.

జాతులందు మిగుల జాతియేదెక్కువో
యెరుకలేక తిరుగనేమి ఫలము
యెరుకగల్గువాడె హెచ్చైన కులజుండు
విశ్వదాభిరామ వినుర వేమ

# భగవంతుడు

(రామకృష్ణ పరమహంస సుభాషితములు)

భగవంతుడు అందరిలోన నున్నాడు కాని అందరును భగవంతునిలో లేరు, ఆ కారణము చేతనే వారు (మానవులు) బాధల నందెదరు.

* * *

రాత్రి సమయములందు ఆకసమందలి నక్షత్రములు నీకు లక్షల కొలదిగ కానుపించుచుండును. కాని మిణుకు మిణుకు మను ఆ నక్షత్రములు పగటి సూర్య కాంతిలో కానుపించవు. అందువలన పగటివేళ ఆకసమందు నక్షత్రము లేవని చెప్పగలవా? ఓ మానవుడా! అజ్ఞానాంధకారమున బడియున్న దినములందు నీకు భగవంతుడు కానుపించని కారణమున భగవంతుడే లేడని నీవు యెన్నంటికిని చెప్పవలదు.

* * *

చంద్రు డెటులు బాలుర కందరికిని (చంద)మామ యగుచున్నాడో అట్టులే భగవంతుడే మహా ప్రపంచమందలి మానవులకందరికిని ఆధ్యాత్మిక మహానాయకుడై యున్నాడు.

* * * *

గంటను మ్రోగించు సమయమున అది 'డింగ్ డాంగ్' మనుచు మ్రోగును. అటు మ్రోగు సమయములందు వెలువడు శబ్దములు దేటి కదియే యనినట్లులు కానుపించుచుండును. కాని మనము మ్రోయించుటను మానినప్పుడు వెలు వడుచుండు సూక్ష్మనాదము కొంతవరకు నెమ్మదిగ వినబడుచుండును. ఆకొలది సద్దును క్రమముగ చనిపోయి ఆకారము లేనిదానికి వోలె నగును. గంటయొక్క ధ్వనులకువలె భగవంతుడు ఆకారుడైయు, నిరాకారుడయ్యు నున్నాడు.

♦ ♦ ♦

బ్రహ్మము యొక్క పద్ధతి యేమి? బ్రహ్మము, కదలదు, మెదలదు. కదల్పవీలు లేదు.—మేరునగము వలె నిశ్చలమై యుండును.

♦ ♦ ♦

సూర్యుడు భూమికన్న చాలరెట్లు యెక్కువ పెద్దనై యున్నాడు. కాని యీ రెండుగోళములకు మధ్య యెంతేని దూరమున్న కారణమున ఆ మహోత్తర సూర్యబింబము చిన్న వెండి బిళ్లవలె కానుపించుచుండును. అట్టులే భగవంతుడు అనంతుడు, సర్వ వ్యాపి, ఆయినను మన మాతనికి చాలదూరమందున్న కారణమున ఆతనియొక్క నిజమగు శక్తి ప్రభావమును మనము తిలకింపజాలకున్నారము.

♦ ♦ ♦

నాచుచేతను నీటి తీగలచేతను నిండియున్న కొలనిలో చేపలను మన మెటులు

బయటనుండి చూడజాలమో అట్టులే
కానుపించకుండ భగవంతుడు మానవ
హృదయములందు పనిచేయు చుండును.
మాయయను పొరచే కప్పబడియున్న
కారణమున భగవంతుడు మానవదృశ్య
మున కదృశ్యుడై యున్నాడు.

◆ ◆ ◆

భగవంతున కెటు లాకారములేదో
అట్టులే ఆకారముకూడ కలదు. ఆకార
నిరాకారముల కునికి పట్టయి వెలయునది
భగవంతుడొక్కడే. తానేమో తన
(భగవంతునికి) కొక్కనికే తెలియును.

◆ ◆ ◆

నీరు చలువకు యేవిధముగ గనీభవిం
చి మంచుక్రింద మారుచున్నదో అట్టులే
నిరాకారమైనటువంటి పవిత్రత ఘనీభవా
కారముగ గావింపబడి బ్రహ్మమనబడు
చున్నది. దీనినే గడ్డకట్టుకొనిన సదానం
దమని కూడ యనవచ్చును. మంచు, నీటి
లోని భాగము, నీటియందే యుండును,
మరల కరిగిన నీటిలోననే కలసిపోవును.
అటులే ఒక ఆకృతి నందియున్న భగవం
తుడు అదృశ్య శక్తి యందలి భాగమె.
వ్యక్తిసంబంధము కాకుండ లేచి కొంతకాల
మటులుండి కడకు లీనమై అంతర్థాన
మగును.

◆ ◆ ◆

బ్రహ్మసముద్రముమీద నుండి బయ
లుదేరుగాలి యేయే హృదయముమీద
వీచిన నాయాహృదియుం బొక సంస్కార
ముదయించుచున్నది. పురాణ
ఋషులు సనక, సనాతనాదులు యీ
గాలి తాకుడులకు మృదుత్వమునందిరి.
భగవద్విలాసామృతపానముచే మత్తుగొని
యున్న నారద మౌని పవిత్రదైవ సంద్రము
నొకించుక దూరమునుండి చూడగలిగెను.
అందువలన ఫలితమే ముండునో, యెటు
లుండునో యను చింతకూడ లేకుండ
ప్రపంచమంతను చుట్టుచు శ్రీ హరినెం
యో స్తుతించుచున్నాడు. జననమునియగు
సుకదేవుడు మహాసముద్ర జలములను చే
తితో ముమ్మారు ముట్టుకొనగలిగి అం
దువలన ఆనంద తన్మయుడై బాలునివలె
సంతసించుచున్నాడు. ప్రపంచ మహాగురు
వగు మహాదేవుడు మూడు పురిసెళ్ల ఆ
పవిత్రతోయముల ద్రావెను, నాటినుం
డియు ఆతడు ఆ ఆధ్యాత్మిక పవిత్రశక్తి
చే మత్తువడి కదలక మెదలక పడెను.
ఈ మాయా సంద్రము యొక్క లోతును
యేరు కొలువగలరు?

◆ ◆ ◆

కొంతదూరము నుండి వీక్షింప సము
ద్రజలములు నీలవర్ణమును గలిగియున్న
టులుండును. కాని కొంచము సముద్రపు
నీటిని చేతిలో వేసికొని చూచినచో
ఆ జలమున కెట్టి వన్నెయులేదని తెలి
యును. అట్టులే శ్రీ కృష్ణుడు కొంతదూ
రమునకు వన్నెలతో కానుపించును. అత
డుయెట్టి వర్ణముగాని లేకపవిత్రపు ముద్ద
యై యున్నాడు.

# మాతాపితృసేవాఫలితము

శ్రీ లింగంగుంట శ్రీనివాసరావు.



పూర్వము పండరిపురమున పుండరీకుడను నాతడొకడుండెను. అతడు పాప కార్యాచరణమున మిగుల ఆసక్తి గలిగి, భగవద్ధ్యాన మిట్టిదని తెలియక తలిదండ్రుల నిందించి, తన్ను తా పొగడుకొనుచు, ధనవంతుడై యుండెను. ఆ యూరనొక పౌరాణికుడు స్కాందపురాణాంతర్గత "కాశీఖండ" ప్రకరణమును ప్రసంగించుచుండెను. పుండరీకుని భార్య పురాణమును వినవలయునను కోరికతో గంగామాహాత్మ్యమును, కాశీక్షేత్ర ప్రభావమును, వినవలయునను తన కోరికను తెలిపి ఆరాత్రికి తన్ను కాశీఖండమును ప్రసంగించుస్థలమునకు పిలుచుకొని పోవలయునని ప్రార్థించెను. గాని పుండరీకుడందులకు సమ్మతిని చూపలేదు. కాని పరమ సాధ్వియగు ఆతని సతి అంతటితో నూరుకొనక భగవత్కథా శ్రవణము యెడ తనకు గల యిచ్ఛను తెలియజేయ, సరియని నాటిరేని ఆమెను తీసికొని వెళ్లుట కంగీకరించెను. ఆ రాత్రి భోజనానంతరము కథాశ్రవణమునకు భార్యతో వెళ్లెను. గంగాదేవి భూమియందు ప్రవహించుటకు కారణమును, కాశీక్షేత్ర ప్రభావమును వినిన పుండరీకుని హృదయాంతర్గతమగు అజ్ఞానాంధకారము, పలాయన మాయెను. ఆతడు కాశీ యాత్రార్థియై బయలుదేఱువేళ భార్యయు, వృద్ధులగు జననీ జనకులు వెంబడించిరి. గంగాస్నానము విశాలాక్షీ, విశ్వనాథ దర్శనాసక్త చిత్తులై సతీపతులు త్వరితముగా నడచివెళ్లుచుండిరి గాని వృద్ధ జననీ జనకుల స్థితిని పుండరీకుడుగాని, అతని సతిగాని తలుపరైరి.

తుదకు వారు కాశీ క్షేత్రమును చేరిరి. ఒక ఘట్టమున కుక్కుట మహాముని ఆశ్రమ సమీపమున ఒక సత్రమునందు వారుదిగి అలసట దీర్చుకొనుచుండిరి.

పుండరీకుడు కుక్కుటమహాముని సందర్శనార్థము వేగిరపడుచుండగా వేకువను, ఆకాశమున ఐదుగురు వ్యక్తులు వేగముగా వచ్చి కుక్కుట మహాముని ఆశ్రమమున జొచ్చి ఇంటి ప్రాచిపని చేయుటను పుండరీకుడు చూచెను. వారి సౌందర్యతకు, గంభీర తేజో విశేషములకు, ఆభరణాది అలంకారములకు అచ్చెరువొంది వారు సామాన్యవనితలు కారని గ్రహించి చాలవినయమున వారియొద్దకు జని, నమస్కరించి "పుణ్యవతులారా! మీ గంభీర తేజో విశేషములకు మీరు చేయుచున్న పని మీ పరువునకు తగినది కాదు. మేము మీకువారు, మీకును కుక్కుట మహామునికి శుశ్రూష చేసెదము" అనెను. అవ్యక్తులు గంగ, గౌతమీ, యమున, నర్మదా, సరస్వతులను పంచ గంగలు. వారిలో గంగాదేవి. పుండరీకుని గాంచి, వృద్ధులగు తలిదండ్రులను కష్టపెట్టి కాశికి వచ్చిన ఈ ఖలునికి మన సందర్శనమెట్లు సిద్ధించెనని కొంత సంశయించి, దుర్మార్గుడా, నీవు ఇచ్చట నిలువ తగనివాడవు వెళ్లుమని ఉగ్రదృష్టితో పలికెను. పుండరీకుడు. ఆటులైన కుక్కుట మహర్షి సందర్శన మెప్పుడు లభించునని

అడుగగా గంగాదేవి అతడు తన జననీ జనకుల సేవింప వెళ్లియున్నారన, పుండరీకుడు కూడ జననీ జనకుల సేవచేయవలయునన్న విధియున్నదా యని ప్రశ్నింప గంగాదేవి చిఱునగవున కరుణించి "ఓయీ జననీ జనకుల సేవచే జ్ఞానోదయమగును. లోకమున ఎల్లరు దేవతలను పూజించెదరుగాని తల్లిదండ్రులకన్న ప్రత్యక్షదేవతలు జగమున ఎవ్వరును లేరు. వారిని నీపాలిట పరమ దైవములుగా భావించి వారి కిష్టమగు వస్త్రభూషణాదుల చేతను భక్ష్య భోజ్యముల చేతను, వార యాజ్ఞ మేరకు వర్తించియు సంతుష్టి పఱచి యజ్ఞ యాగ వ్రత, జప, తప, వేద నియమాదులెల్ల వారేయని, భావించి నిరంతరము సేవచేయుము. అట్టివాడు ధర్మాత్ముడని పెద్దలు చెప్పుదురు. అంతియే గాక పితృ సేవా నిరతులకే కుక్కుట మహాముని ప్రత్యక్షమగు"నని తెలిపెను.

పుండరీకుడు తన లోపమును గ్రహించి సతీయుతుడై వచ్చినదారింబట్టి, వృద్ధ జననీ జనకులను కలసికొని నడువ తడబడుచున్న వారిని కావడియందుంచి తాను మోసికొని కాశికి తెచ్చి పావనియగు గంగానదియందు వారలను స్నానము చేయించి, పిదప, వారిని ధౌత వస్త్రములు ధరింపజేసి, మృష్టాన్నములు వారలకిడి వారి అనుగ్రహమును బొంది కుక్కుట మహర్షిం గలసికొని వారి చేతనున్ను అనుగ్రహింపబడుటకుయత్న యుతుడై తల్లిదండ్రులతో పండరిపురమును చేరి నిత్యమును వారిని చంద్రభాగయందు స్నానము జేయించి వస్త్రభూషణాదులచేతను, మృష్టాన్నముచేతను, ఆజ్ఞ మేరకు నడచుచు వారి అనుగ్రహమును పొంది ఆధ్యాత్మ విచారణ చేయుచు, అతిథి అభ్యాగతుల సత్కరించుచు, నిరంతము భూతదయతో వర్తింప సాగెను.

ఆ కాలమున పండరిపురమునకు చేరువనున్న గోపాలపురమున చంద్రావళియను కన్యారత్నము, సహజ సౌందర్యము గలదై సద్గుణసంపత్తుల కునికి పట్టయి, నిరంతరము శ్రీ కృష్ణధ్యాన చిత్తయై, అతని రూపలావణ్యములను, లీలలను స్మరింపుచు మనస్సు కఱుగ అతని నుతింపుచు ఆ పరమాత్ముని, లీలామానుష విగ్రహునికి, దేవకీ వసుదేవతనయుని, యశోదా నందనునే, వివాహమాడ దృఢచిత్తురాలై ముప్పదవ వయస్సువరకు తీవ్రముగా బ్రహ్మచర్యమును సలుపుచుండెను. భక్తులపాలిట కల్పవృక్షనుగు పరమాత్ముడు శ్రీకృష్ణుడు ఒకనాడు చంద్రావళిని అనుగ్రహించ మనస్సు కలవాడై ఆమెకు దర్శనమొసగి సరసముగా, పొంగి పొరలు ప్రేమతో ఆమెతోడి, సంభాషించుచుండగా, శ్రీ రుక్మిణి దిలకించి శ్రీ కృష్ణునిపై అలిగి చేరువనున్న ఋష్యాశ్రమము చేరి తపము చేయ సాగెను. అటుపై శ్రీకృష్ణుడు రుక్మిణి యలుక దీర్చి వచ్చెదని చెప్పి చంద్రావళి యొద్ద సెలవు గైకొని వచ్చుచు, దారిలో వృద్ధులగు తలిదండ్రులకు చంద్రభాగ నదియందు స్నానము చేయించు పుండరీకుని చూచి "నాయనా! పితృ సేవావిషయమున నీకుగల మక్కువ చాల శ్లాఘనీయము. నీవు నాయంతరంగ భక్తులలో అగ్రగణ్యుడవు. నీవ్రత నియతికి సంతసించి బ్రహ్మరుద్రాదులకు సైతము దర్శింప దుర్లభుడగు నేను దయారసము పెంపున నీకు ప్రసన్నుండనైతిని, ఇటు తిరిగి నీకు వలసిన వరముల వేడుకొనుము" అనెను. పితృ సేవయందలి ఆసక్తిచే పుండరీకుడు స్వామివారి వంకకు చూచుటకు అవకాశము లేక తలవంచుకొనియే "మీరెవ్వరని యడిగెను. భగవంతుడు నేను దేవకి వసుదేవనందనుడ శ్రీకృష్ణుడ నన, ఆశ్చర్యపడి సకల జగద్రక్షణ విచక్షణుడవైన నీవు ఈ దీనుని ఏపుణ్యప్రభావమున దర్శన మిచ్చు

టకు ఇంతసేపు బురదలో నిలబడి యున్నావు కదా. ఇదిగో ఈ ఇటికపై నిలువుము. పితృసేవానంతరము మరల నీ సన్నిధికి వచ్చి కోర్కె నెరవేర్చుకొనెదనని, తన సమీపమున నున్న ఇటుకనొకటి స్వామి ఎదుట వేసెను. శ్రీ కృష్ణపరమాత్ముడు దానిపై నిలచిన పిదప, తలిదండ్రులు సేవానంతరము వచ్చెదనని, అంతవరకు చ్చటనే యుండుడని భగవంతుని వేడుకొని తలిదండ్రులకు కావడి యందుంచి మోసికొని ఇంటికి వెళ్లి వారలకు ధౌత వస్త్రముల ధరింపజేసెను. పిమ్మట నిడి వారల అనుజ్ఞ పొంది స్వామినికలసికొని పరమాత్మా మీరు నిరంతరము ఇచ్చటనే నిలుచుచు భక్తులకు దర్శనమీయ వేడుచున్నాను, అని ముకుళిత హస్తుడై, నిమీలిత నేత్రుడై శ్రీ కృష్ణపరమాత్ముడు హృద్పద్మమునందు సదదర్శించుచు, సమాధియందు స్థిర చిత్తత గల్గి బ్రహ్మానందమును అనుభవించుటను పరమాత్ముడు చూచుచు అలాగే ప్రతివారా కారమును వహించి, భక్తుని ప్రార్థనను నెరవేర్చెను. పండరిపురమున వసించినందున పండరి నాథుడనియు, ఇటుకమీద నిలుచుచున్నందున విఠలుడనియు, పుండరీకుడను భక్తుని కోర్కె నెరవేర్చినందున పుండరీక వరదుడనియు, శ్రీ భగవంతునికి నామములు కలిగెను.

---

కుందేళ్లను పెంచునటువంటి మందిరములు ఇంగ్లాండుదేశములో యెక్కువగ నున్నవి. కుందేటి చర్మము మృదుత్వమునకు పేరుపడసియున్నది. ఇంగ్లాండు దేశములో సంవత్సరమునకు 150,000ల కుందేటి చర్మములు వివిధపరిశ్రమల యుపయోగార్థము తయారు చేయ బడుచున్నవి.

* * *

హిందూదేశమందలి మరియే యితర నగరమందును లేనన్ని కాఫీదుకాణములు మదరాసు నగరముననున్నవనుట నిక్కము.

స్విట్జర్లెండులో 3,600 ల హోటళ్లున్నవి. వీటియందు 61,000 ల మంది పనిచేయుచున్నారు.

* * *

రేడియో ఛాయాచిత్రములను తీయుటలో సాలిపురుగుల గూండ్లుపయోగించుచున్నవి. అందువలన సాలిపురుగుల గూండ్లకు గిరాకీ తగిలినది. వీటిని తయారుచేయుటకు కనడా దేశమందలి యొక గ్రామమున కొన్ని తోటలు ప్రత్యేకింప బడినవి.

* * *

వివాహ సమయములందు తోడిపెండ్లి కొడుకులను తోడిపెండ్లి కుమార్తెలను సమకూర్చుచుండుట అన్ని దేశములందును కలదు. వివాహమాడగోరు యువతీయువకులను, తోడిపెండ్లి కుమార్తెలకును వలయు విద్యలను గరపుట కని ప్రత్యేకముగ నొక పాఠశాల లండను నగరమున నెలకొల్పబడి సాగింప బడుచున్నది.

* * *

సర్కస్ గుడారమువలె తయారుచేయబడిన గృహము భూమిమీద అమర్చకుండ గాలిలో వ్రేలాడులాగున చేయబడినది. ఈ గృహము భూమినుండి 14 అడుగుల యెత్తున నుండును. క్రిందిభాగమున వాయువిమానము నుంచుకొనవచ్చును. గృహమందు మోటారు నుంచుకొనుటకై అవకాశము గలదు. ఈ గృహమును నిర్మించి అమెరికాయందొక కంపెనివారు 750 పౌనుల వెల కమ్ముచున్నటులు ప్రకటింపబడియున్నది.

* * * *

శ్యామల లేఖలు 3.

# మగవారి మనసు.

ప్రియమైన సరళా,

ఇంతవరకు చూచాను నీ వుత్తరం కొరకు; రాలేదు. ఏం, సుఖంగావున్నావా? లేక మనోవ్యాకులతకు లోనయావా? నాదగ్గర దాపరికాలు పనికిరావు. నీకు యేదన్నా హృదయాన్ని వేధించుకుతినే విషయం వుంటే వెంటనే వ్రాయి, నీకు తగిన సలహా యిస్తా.

ఈ మధ్య వొక గమ్మత్తయిన విషయం జరిగింది మాయింటి పొరుగున వున్న దంపతులమధ్య. వాళ్ల పేర్లతో వ్రాస్తే నీవు తిన్నగావుండవు, ఎప్పుడన్నా యిక్కడకువస్తే వాళ్లతో మాటల సందర్భాన్ని యీ విషయం యెత్తుతావు; నీనోటిలో నువ్వుగింజ అగదుగా! అందువల్ల ఆదంపతుల నిజమైన పేరులు మార్చి మారుపేరులతో జరిగిన విషయాన్నంతా వ్రాస్తా, నిజంగా యిదివొక ఉన్నతమైన పాఠాన్ని కరపడమేగాక యెప్పుడూ మరపునకు రాకుండా వుంటుంది.

ఆయనపేరు రామం, ఆమెపేరు సీత. సీతారాములు అన్యోన్య ప్రేమతో కాలం గడపుతూ వుండేవారు. కాని అప్పుడప్పుడు యేదో మాటల సందర్భంలో కొంచం అభిప్రాయ భేదాలు ఉదయించడముతోనే వివాద పడుతూవుంటారు. అలా వివాదపడినవాళ్లు మళ్లి సర్దుకుపోతారు. ఆదంపతులను చూస్తే నాకు చాలా సంతోషం. భర్త ఉద్యోగానికి వెళ్లి యింటికి తిరిగిరాగానే భార్య చదువుతూవున్న పుస్తకం వొకమూల వుంచి భర్తకు కాళ్లు కడుక్కొనడానికి నీళ్లు, సబ్బు, తుండుగుడ్డ యిచ్చి వేగంగా వంటయింటిలోకి వెళ్లి ఫలహారంచేసి ఒక పళ్లెంలోవుంచి భర్త యెదుట బెడుతుంది. రామం భార్యతో కబుర్లాడుతూ ఫలహారం చేస్తూవుంటాడు. సీతకూడా అదే పళ్లెంలోనే ఆనందంసూచించే వదనంతో ఫలహారం ఆరగిస్తుంది. భర్తపాడుతూ వుంటే భార్య సంతోషంతో వింటూ వుంటుంది. భార్యపాడుతూ వుంటే భర్త సెభాష్ అంటూ ఆనందంలో తేలుతూ వుంటాడు.

సీత దినానికి రెండుమారులు స్నానం చేసే అలవాటు వున్నప్పటికీ ఆమె గుడ్డల యెడ కొంచంతక్కువ శ్రద్ధగలిగి వుండడము భర్తకు యెంతమాత్రమున్ను యిష్టముండదు. ఉదయం చాకలి తెచ్చిన మల్లెపువ్వువంటి చీరకడితే సాయంత్రానికి మాపి వేస్తుంది. వంటయింటి చిహ్నాలు, గుమ్మాలకువున్న పసపు కుంకుమలు, ప్రక్కయింటి జానికమ్మ కొడుకు మోకాళ్ల మట్టి, అంతా ఆమె చీరమీదనే వుంటుంది. దాన్ని చూచి భర్త సహించలేడు. అందువల్ల ఆమెమీద భర్త ఆగ్రహపడుతూ వుంటాడు.

తెలుగు పత్రికలు క్రమం తప్పకుండా చదువుతూ వుండమంటే ఆమె వొకనాడు చదివినట్టు యింకొకనాడు చదవనట్టు గడుపుతుంది. యిదొక కారణంగా భర్త ఆమెమీద ఆగ్రహపడుతూ వుంటాడు. ఇటువంటివే కొన్ని పనులు రామానికి కిట్టవు. వాటిని మానుకోమంటే సీత యిదుగో మానివేస్తా అదిగో మానివేస్తా నంటుంది కాని మానలేదు. అందువల్లనే ఆదంపతులు అప్పుడప్పుడు యెడముఖాలు పెడముఖాలు పెట్టుకుంటారు. ఆ సమయంలో నేను న్యాయమూర్తి స్థానం ఆక్రమిస్తాను. నాతీర్పు ననుసరించి మర్యాదనించీ నడుచుకుంటామని అంటారు, కాని మళ్లీ యిద్దరూ ఆపాత పనులే చేస్తూ వుంటారు.

మొన్న వొకనాటి సాయంకాలం రామం యింటికి వచ్చేసరికి సీత మాసి పోయిన చీరతో సిద్ధమయింది. ఆమె తనతో బాటే ఉదయం పెట్టెలోనుంచి ఉతికిన చీరతీసి కట్టుకుంది. ఇంతలో యింత మాసిపోవడమా? అదీగాక క్రిందటిమారు గుడ్డలు గోనిపాతల్లాగు మాపుకున్న సమయాన్ని రామం భార్యను దగ్గర పిలిచి "సీతా, యిదివరలో యెన్నో సార్లు నీకు చెప్పడమయింది కాని యెటువంటి ప్రయోజనంగాని లేకపోయింది. ఇదిగో, దీన్నిబట్టి నీకు నామీద ప్రేమగాని, భక్తివిశ్వాసాలుగాని, గౌరవ భావాలుగాని లేవని అనుకుంటున్నాను. ఇంకముందు మళ్లీ యిదేపద్ధతిని వుంటే నీవు నన్ను అవమానించి నట్టుగా నిశ్చయించుకొని నిన్ను లెక్కచెయ్యకుండా అవినీతిమార్గాలబడి నీ తెలివితక్కువవల్ల పాడైపోతాను, ఇది నిజం'' అన్నాడు. సీత మళ్లీ యిప్పుడు గుడ్డలు మురికి ముద్ద చేసింది. రామానికి యెక్కడలేని ఆగ్రహం వచ్చింది. అతను చేతిలో పుస్తకాన్ని బల్లమీద విసరికొట్టి ''నీవు నన్ను ఆగౌరవ పరుస్తూవున్న సమయాన్ని నిన్ను నేనెందుకు నమ్మివుండి గౌరవించాలి! ఇంక నీతో సంపర్కం పెట్టుకోను, నేడే వేశ్యా గృహానికివెళ్లి అవినీతిప్రవాహంలోపడి కొట్టుక పోతాను'' అంటూ ముఖంకడుక్కొని బాగా క్రాపుదువ్వుకు

న్నాడు. జేబులో చేతిరుమాలు లేకపోవడముచేత చేతిరుమాలుఅడిగాడు భార్యను. సీత తాను ఆరవేసిన చేతిరుమాలుతో కళ్లనీళ్లు తుడుచుకుని మడతబెట్టి 'వెళ్లకండి యీతప్పు క్షమించండి' అంటూ భర్తకు అందించింది. భర్త ''ఇటువంటి మాటలు యింక కట్టిపెట్టు'' అంటూ ఆ జేబుగుడ్డను అందుకొని మండిపడుతూ బయటకు వెళ్లిపోయాడు. అతనికి దారిలో యేముందో యెవరు వస్తున్నారో కూడా తెలియదు. నేను సీతను నమ్ముకుని యెందుకుండాలి? దీని తెలివితక్కువ కారణంగా చెడిపోతాను. లేకపోతే యిది నామాట లెక్కచెయ్యదుగా. అంటూ వెళ్లిపోయాడు.

అతడు వ్యభిచార గృహాలు వున్నటువంటి వీధికి వెళ్లాడు. ఆగ్రహంతో వున్నటువంటి అతని ముఖమంతా చెమ్మటతో నిండివుంది. అంచేత అతను భార్యమడిచి యిచ్చిన జేబుగుడ్డతీసి తుడుచుకోబోయాడు. అలాగు ముఖం తుడుచుకొంటూ వుండగా ఆ జేబుగుడ్డను అంటివున్న దీర్ఘమైన రెండు తలవెంట్రుకలు అతని కనురెప్పలకు చుట్టుకున్నాయి. ఏమా అని రామం వాటిని తీసి చూచాడు. అవిదీర్ఘమైన రెండువెంట్రుకలు. ఆవి తన భార్య సీత వని గ్రహించాడు. వాటిని రెండు చేతులతో పట్టుకుని వాటి పొడవు చూచుసరికి అతని హృదయం కొంత చలించింది. అతనిలోవున్న కోపం కొంతదుఃఖంగా మారింది. త్వరిత పడకూడదు, అని రామం యింటికి తిరిగివచ్చాడు. అతడు వచ్చేసరికి కంటికి మంటికి యేకధారగా యేడుస్తూ వున్న భార్య వచ్చి 'తప్పు క్షమించరూ' అని బ్రతిమాలింది. రామం ఆమెను దగ్గర తీసుకుని బుజ్జగించాడు. ఇది జరిగిన విషయం.

ఈ విషయంబట్టి మనం గ్రహించవలసిసంగతులు కొన్నివున్నవి. సీత తలనుండి వ్రాలి జేబుగుడ్డతో రామం జేబులోకి వెళ్లిన ఆ రెండు వెంట్రుకలే రామం యొక్క నీతిని కాపాడి సీతమీద దయ కలిగించాయి. తరవాత పురుషులు, పగలస్తమానూ యితర పనులమీదవుండి యింటికి వచ్చేసరికి తాము కోరిన రీతిని ఇంటి వ్యవహారాలు వుండకపోతే విరక్తి జెంది అనుపల్ల ఉదయించే ఆగ్రహావేశంలో యెంతపనినన్నా సాహసంతో మంచి చెడ్డలు ఆలోచించకుండా చేస్తారు. అందువల్ల మనం పురుషులకు మాట యిచ్చేటప్పుడు ఆయా విషయాలలోవుండేమంచి చెడ్డలు వాళ్లతోనే చర్చించి తరవాత మాటయిచ్చి వాటిని ఆచరణలోపెట్టాలి. ఇలాగు చెప్పిన దల్లా చేస్తే పురుషులు సంతోషిస్తారు. లేకపోతే దారుణ కృత్యాలు చెయ్యడానికి సాహసిస్తారు. కనుక పెండ్లి చేసుకోవడానికి ప్రయత్నించే నీకు సీతారాముల వివాదంకొంత ఉపయోగింప వచ్చు. జవాబు వ్రాయి.

ఇట్లు
నీ శ్యామల.

# గృహదీపిక.

[ఈ పై శీర్షిక క్రింద గృహ నిర్వాహకము, మున్నగు గృహోపయుక్తమగు విషయములగురించిన వ్యాసములు ప్రకటింపబడును. ఆంధ్ర సోదరీమణులు తమ యనుభవములను వ్రాయునెడల వందనములతో ప్రకటింతుము.]

## నీరుల్లి

నీరుల్లిని కొన్ని ప్రాంతములలో యెర్రగడ్డలందురు, మరికొన్ని ప్రదేశములలో నీరుల్లిపాయలందురు.

పూర్వకాలము వైదిక కుటుంబములకు చెందినవారీ యుల్లిని నిషేధించెడివారు.

ఉల్లిపాయలలో నీరు యెక్కువగగలదు. ఉల్లిలో "ఫాస్పరస్" అను దేహోపయోగకరమగు వస్తువు కలదు. ఈపదార్థము దేహమునకొక శక్తియు కాంతినియు ఒసంగును.

మంచి ఉల్లిపాయ బలిష్ఠమై వత్తువగనుండును. ఒక్కపాయను వొలిచి ముక్కలుక్రిందచేయునంతలో కళ్లలో నీరువచ్చును. ఉల్లిపాయలందెంత యెక్కువ ఘాటు ఉండిన అంతమంచిదని గ్రహింప వగును.

నేడు ఉల్లి అనేకవిధములుగ ఉపయోగింపబడుచున్నది. మిఠాయి దుకాణములందు ఉల్లిపాయలతో పకోడీలు, వడలు అనబడు గారెలు, మున్నగునవి తయారుచేయ బడుచున్నవి.

గృహములందు సాధారణముగ తిరుగమోతలందీ యుల్లి యుపయోగింపబడుచున్నది. తరువాత వంకాయ, బంగాళాదుంపలు, మునగకాయ మున్నగునవి కూరలుగ వండునపుడు, ఉల్లిని నూరి ఆముద్ద యెక్కువగ ఉపయోగింతురు. మహమ్మదీయులు పచ్చివుల్లిని సన్నని పొడవు ముక్కలుగ కోసి పుల్లని పెరుగులో వేసి, అల్లము కొంచము కరివేపాకు, కొత్తిమిరి, ఆవాలు వేసి తిరుగమోతవేసి పచ్చడిక్రింద ఉపయోగించుచుందురు. ఇది వేడిచేయు పదార్థములను యెక్కువగ తినువారికి సమశీతోష్ణమును కలుగ జేయగలదు. కాని ఉల్లియొక్క పచ్చిదనము అట్టులే యుండునుగాన అది వాసన వేయుచుండును. అరవదేశములో ఉల్లిపాయ సాంబారు చాల ఘనమగు వంటకములలో నొకటిగ పరిగణింపబడుచున్నది. అట్టులే తెలుగు దేశములో ఉల్లిపాయ పులుసు ప్రత్యేకత వహించియున్నది.

ఇతర ఉపయోగములు- నీరుల్లి వంటయందే గాక యింటియందలి పాత్రలను పరిశుభ్ర మొనరించుట కుపయోగింప వచ్చును.

ఉక్కు కత్తులమీద తుప్పుమరకలు పడియున్నయెడల ఉల్లిపాయను కోసి దానితో బాగుగ రుద్దిన యెడల ఆ మరకలు పోయి కత్తి బాగుపడుటయేగాక మిలమిలమనికూడ మెరువగలదు.

అల్యూమినియము, జర్మన్ సిల్వర్ పాత్రలకు లోపలిభాగమునపట్టుచుండువలుపును పోగొట్టుటకు ఉల్లిపాయను కోసి మాడియున్న భాగమంతయు బాగుగ రాసి తరువాత ఆ పాత్రయందు నీళ్లుపోసి అరగంటకాలము వేడిచేసి అనంతరము పాత్రను

కడుగవలెను. దానితో పాత్ర లోపలిభాగమంతయు పరిశుభ్రమగును.

టిన్ రేకుతో చేయబడిన వస్తువులకు ఉల్లితో మెరుగు బెట్టవచ్చును. టిన్ వస్తువులకు ఉల్లిరసము పట్టించి కొంచమారిన వెనుక తెల్లని గుడ్డతో తుడిచివేయుచుండల మెరుగు వచ్చును.

వేడిసెగ సోకుట వలన గుడ్డలకేటనేని కావి వర్ణము వచ్చిన ఆభాగమునకు ఉల్లిరసము పట్టించి తరువాత వేడినీటియందు వేసి సబ్బుతో ఉతికిన ఆకావి మరక మాయమగును.

---

రబ్బరు బూరాలవల్ల చాలా ప్రమాదంవుంది బిడ్డలు పొరపాటున పూర్తి బూరాలనుగాని చిన్న ముక్కలను గాని మ్రింగితే చాల ప్రమాదం సంభవిస్తుంది. రబ్బరు బెలూనులను మ్రింగిన చాలాబిడ్డలు యిదివరలో చనిపోయారు.

♦ ♦ ♦

వేడి తగలడముచేత రాగివస్తువులు నలుపెక్కితే వానిని ఉప్పు నిమ్మరసముతో పదిలించవచ్చును. ఉప్పుగుండలో నిమ్మకాయ పిండి ఆ ముద్దను రాగి పాత్రకుపట్టించి కొంచముసేపువుంచి మంచినీటితో కడగాలి. అలాగుచేస్తే రాగిపాత్రలకు క్రొత్త కళ వస్తుంది.

♦ ♦ ♦

నిమ్మకాయలను తెచ్చి పింగాణీ గిన్నెలో చల్లని నీళ్లుపోసి వాటిలో పడవేసి, ప్రతిరోజు వుదయం నీటిని మారుస్తూ వుంటే ఆకాయలు వో డిలిపోకుండా చాలాకాలం వుంటాయి.

♦ ♦ ♦

పిల్లలు రసముగల పండ్లను తిన్నప్పుడు చొక్కాలు మరకలౌతవి. వాటి నలావదిలితే డాగులుపడి పోతవి. మరకలు పడిన వెంటనే వాటిమీద యింత వుప్పు చల్లి తరవాత నీటిలోగుంజితే ఆడాగులు పడవు.

♦ ♦ ♦

గుడ్డలకు మంటవలన పడే కావిడాగులు పోవడానికి ఉల్లిరసంతో వాటిమీద రుద్దాలి.

♦ ♦ ♦

పటికగుండ తలుపులు పెట్టెలు మొదలైన వాటి సందుల్లో చల్లితే పురుగులు పట్టవు.

♦ ♦ ♦

పట్టు బట్టలను వుతికేముందు బట్టలను తడిపి కొంచము నీటిలో కొద్దిగా వుప్పువేయడము వల్ల బట్టల చాయ పోకుండా వుండును.

♦ ♦ ♦

నూనె మొదలైనటువంటి పదార్థాలను పోసిన సీసాలను పరిశుభ్రపరచడానికి స్త్రీలు చాలా కష్టపడుతూ వుంటారు. సీసాలను కడిగే ముందు వాటిలో యింతచాకలిఉప్పు (Washing Soada) వేసి కొద్దిగా నీళ్లువేసి బాగాకదలిస్తే మలినమంతా వదలి పోతుంది.

♦ ♦ ♦

సీసాలమకిలి చాకలి సోడువల్ల వదలిందికదా అని పింగాణీ గిన్నెలు, అల్యూమనియము పాత్రలు మొదలైన వాటిని కూడా శుభ్రపరచడానికి చాకలిచవుడును వుపయోగించ రాదు. అలా వుపయోగిస్తె పింగాణీగిన్నెల పింగాణీ బ్రద్దలవుతుంది. అల్యూమనియము పాత్రలు మరకలుపడి త్వరలో చిల్లులు పడతాయి. అల్యూమనియము మూకుడు నలుపెక్కితే మామూలు ఉప్పును కొబ్బరిపీచుతో జతచేసి తోమితే పరిశుభ్రమవుతుంది.

♦ ♦ ♦

కూరగాయలు ఉడుకబెట్టిన తరువాతకూడా స్వతసిద్ధమైనటువంటి రంగులనే కలిగి వుండాలంటే వాటిని ఉడకబెట్టేనీటిలోనూందు చిన్న చెంచా వెలిగారం కలిపి పొయ్యిమీద వుంచాలి.

## మాయలసరళి

వనవిహారి

# మూడవ ప్రకరణము

## పరిశోధన

ఆహోలునందు రెండుమూడడుగులు వేయుసరికి నాచేతిబెత్తము జ్ఞాపకమునకు వచ్చినది. చేతిబెత్తములేనిదే నేను నడువజాలకుంటిని. కాన ఆహోలం తటిని వెతుక నొకమూల కఱ్ఱయొకటి దొరకెను. దాని పిడి చాల నున్నగనుండుటచే నెవ్వరో చాలకాలమునుండి వాడుచుండియుందురని తలచితిని.

ఇంక నేచేయునదేమి? తిన్నగ నేమియు నెరుగనివానివలె యిల్లుజేరి యీ ఘోరకృత్యమంతటిని రెండు మూడు దినములలో పత్రికలయందు ప్రకటింప బడినమీద పార్వతి చదువుచుండ వినుటయా? లేక నాకు మొట్టమొదట బాటను కానుపించు పోలీసుభటున కెరింగించుటయా ఈ ఘోరహత్యయందు జొచ్చుకొని న్యాయస్థానముల నిలుచుట నాకిష్టము లేకపోయినను, దేశక్షేమము గోరెడివారి ప్రథమకర్తవ్యము పోలీసువారల కెరింగించుటయే యనియెంచి పోలీసుభటున కెరింగించుటకు నిశ్చయించుకొంటిని.

ఇట్లు మనమున నిర్ధారణ గావించుకొనిన మీదట తడముకొనుచు ద్వారమును సమీపించి దానిం దెరచి చేతికఱ్ఱతో త్రోవను దడముకొనుచు నడువ నారంభించితిని. నేనైదు సోపానములు దిగి నిశ్శబ్దముగ నున్న రోడ్డుమీది కేగితిని.

ఎడమచేతివైపునకు తిరిగి సరిగ నేనొక్క పావుగంటకాలము నడచితిని. అంతయు నిశ్శబ్దముగ నుండెను.

తుదకొక నాలుగు వీథుల మొగ దగ్గరకు వచ్చితిని. ఒకప్రక్కనుండి చల్లని గాలి వీచుచుండెను. కాని వాయువు దుర్గంధమిళితమై యుండెను. అందువలన నది మూర్ మార్కెట్టు సమీప ప్రదేశమని దలంచితిని.

అంతలో నాకొక పోలీసు యీల వినబడెను. అది యేదిక్కునుండి వచ్చుచు

న్నదో గుర్తించి యట కొంత నడచి "పోలీస్" అని కేకలు వేసితిని. రెండు నిమిషములలో టక్కు టక్కుమను పాదరక్షలధ్వనితో ఒకడు నావైపునకు వచ్చినట్లు గ్రహించితిని. అంత నేనాతనిని "నీవు కానిస్టేబిలువా?" యని ప్రశ్నించితిని.

"ఔను. నీకు కానుపించుట లేదా?"

"నే నంధుడను. నేనిప్పుడెచ్చట నున్నాను?"

"మూరుమార్కెట్టు దగ్గర. నీవెక్కడకేగవలయును?"

"నీవు నాతో రావలయును."

"నీతోనా? ఎక్కడకు?"

"భయంకరమైన హత్యలు జరిగిన స్థలమున నుంటిని, రెండు ఖూనీలుజరిగినవి."

"రెండు ఖూనీలా? ఎక్కడ?"

"ఒకయింటిలో." నాకేమని చెప్పుటకును తోచలేదు. నేను ఆగృహమే వీధియందున్నదో కూడ గుర్తింపలేక పోయితిని.

"ఈ రోడ్డున నెప్పుడును ఖూనీలు జరుగవు. కాని-" అని అతడు కొంత యాగి "ఏమిది! నీ కోటుమీద రక్తమున్నది! సంగతి నంతయు చెప్పుము! ఆయిల్లెక్కడున్నది?" అని యాతడు ప్రశ్నించెను.

"ఆ యిల్లెక్కడ నున్నదో చెప్పజాలను. నేను తెలివితక్కువగ ఆ గృహమును విడచి దారితడుముకొనుచు వచ్చితిని. నే నంధుడను. అందువలన ఆగృహము యొక్క బాహ్యాకారమును గుర్తింపనైతిని."

"నీమాటల నమ్మజాలను. నీవంధుడవే యైనను, ఆస్థల మెక్కడున్నదో నీవెరుగుదువు. చెప్పుము!" అతడు నన్ను గట్టిగ యడుగ నారంభించెను.

నేనేమి సేయుదును! నాయవస్థ నాకెంతయో విచారమును గలుగజేసినది. నేనేల నా మాయామందిరమును వీడివచ్చితినని నన్ను నేనే నిందించుకొంటిని. కొంత యాలోచించి-

"నేనే యానవాలునుగాని యా యింటిమీద గురుతుగా నుంచలేదు. అందువలన నది యెక్కడనున్నదియు గుర్తించుట చాలకష్టము. నేనుమాత్రము తడమి గృహముయొక్క లోపలి భాగమును కొంతవరకు గుర్తించితిని. అదియొక పెద్దగృహము. అందు చాల విలువగల వస్తువులుండుటచే ఒకధనికుని గృహమై యుండునని చెప్పగలను. ఇంతియే నేను గుర్తించినది"

"కాని యివి యేమిలాభించును? వీటివలన నా గృహమును గుర్తించుటెట్లు?" అని యాతడడిగెను.

''నీవుమాత్ర మెట్లయిన నాగృహమును తెలిసికొనవలయును. రెండు హత్యలు తప్పక జరిగినవి. అంతవరకు చెప్పగలను. ఈవిషయమున నీవు శ్రద్ధవహింపవలెను.'' అని నేనుమరలఅతనితో నంటిని.

"నీవనినది బాగుగనేయున్నది! ఆ యిల్లెక్కడున్నదియు దెలిపిన తప్పక నీతోవచ్చి సంగతినంతయు కనుగొనెదను. నీవట్లు నాకాయిల్లు చూపింపలేవు. నే నేమి జేసెదను?''అని ఆతడూరకుండెను.

## నాల్గవ ప్రకరణము

### (మాయలో మాయ)

''నీవు శ్రద్ధదీసికొన దలుపనియెడల నన్ను పోలీసు ఠాణాకైనను దీసికొని వెళ్లుము!'' యని విసుగుతో నంటిని.

''హత్య జరిగిన స్థలమును చెప్పనియెడల యినస్పెక్టరైన నేమిచేయగలడు!'' అని యాతడు ప్రశ్నించెను.

"ఈ కేసును పోలీసువారికి తెలియజేయుట నాపని. పరిశోధన నొనరించుట పోలీసువారిపని. అందులకు నన్నుఠాణాకు తీసికొని వెళ్లుము! ఆలసింపవలదు.'' అని మరల నే నంటిని.

పోలీసుభటుడేలనో కొంతవరకు నిశ్శబ్దముగ నుండినమీద హటాత్తుగా-

''నీ చెయ్యి తెగియున్నది. అదియెందుచేత?'' అని ప్రశ్నించెను.

''పొరపాటున చేయి తెగినది. ఇది కత్తినాటు'' అని యంటిని.

''ఏకత్తినాటు?'' అని యాతడు మరల ప్రశ్నించెను.

''ఏకత్తిచే నిరువురును హత్యగావింపబడిరో ఆ కత్తియొక్క నాకే యుది'' అని నే నుత్తరువొసంగితిని.

''అటులైన నాకత్తితో నీవేమిచేయుచుంటివి.'' అని పోలీసు భటుడు తాను వేయకూడని ప్రశ్న వేసెను.

''తడముచుండ నాకది దొరికినది.'' అని నే నంటిని.

''ఎక్కడ?''

''గృహమంతటిని వెతకుచుండ భూమిమీదదొరికినది.''

''ఆలాగునా?'' అని యాతడు గట్టిగ ననెను.

రక్తమయమైన నాదుస్తులను గాంచినవారందరును నన్ననుమానింతురని నేనను

కొనియే యుంటిని. ఇట్టి సమయమున నెవ్వరో హత్య గాంచిరని చెప్పిన, నమ్ము వా రెవ్వరు?

"నీతలపై గాయమున్న దే! దాని నెవరు గావించిరి?" అని యాతడడిగెను.

అందులకు, నేనెట్లు గుఱ్ఱముక్రింద బడినదియు నా తెలివి వచ్చుసరికి నేనెరుగని యొక యువతి సంరక్షణక్రింద యెటు లుండినదియు నాతని కెఱిగించితిని.

నామాటయందు నమ్మకము లేని వాని వలె నాతడొక వికట మందహాసము గావించెను.

నా కోపమున కంతులేదు. "నన్ను నీవు నమ్మకున్నావు. ఇంకాలసింప వలదు. త్వరగా ఠాణాకు దీసికొని వెళ్లుము" అని గట్టిగ నంటిని.

"నీవు రెండు కూనీలు ఒకగృహమున జరిగినవని చెప్పుచున్నావు. అటుపై నీవా హత్యలు జరిగిన స్థలమును గుర్తింపలే ననుచున్నావు. త్రాగి, బాంగరము లేని యీ విషయమువలన లేని పోని చిక్కుల యందు బడెదవుసుమా" అని యాత డనెను.

"నీవు నమ్మలేదని అందరును నీవలెనే యనుమానింతురను కొంటివా? వేగముగ ఠాణాకు తీసికొని వెళ్లుము." అని నేను బదులు చెప్పితిని.

"అటులైన రమ్ము!" అని పోలీసు భటుడు నా కరమును పట్టుకొని ముందు నడువ నారంభించెను. అలసియున్న నేను వేగముగ నడువ లేకపోతిని.

"వేగముగ నడువకున్న యెడల మన మొక జట్కా నెక్కిన బాగుండును. ఇక్కడ నొక జట్కాయున్నది. దానిని బిలుతునా"? అని యాతడడిగెను.

అందులకు నే నియ్యకొంటిని. బండి నెక్కి [illegible]రుపురమును బయలుదేరితిమి. బండి పోవుచుండెను. జ్ఞాపకమున్నంత వరకు జరిగినదానినంతటిని నేనాతని కెఱిగించితిని. పూర్తిగ వినినమీఁద నాతడు—

"ఇదియంతయు చాల మాయగ నున్నది. కాని వినినవారలు దీనిని నమ్మరు. నాకే యిట్టి విచిత్రము తటస్థించినయెడల నేను నీవలెచేయను.

నీ వేమి చేయుదువు?

"ఏమియున్నది? తెలిసినదాని నంతటిని వెల్లడిచేయకుండ నాలోననే యుంచుకొని పరియవసాన మెట్లుండునో వేచియుందును."

"అటుల ప్రవర్తించుట న్యాయము కాదు, హత్య జరిగిన సమయమున నేనుంటిని. నాకు తెలిసిన దంతయును పోలీసున కెఱిగించవలెను."

"అదియును మంచిదే. ప్రజాక్షేమము కోరువారటులనే ప్రవర్తింప వలయును.

కాని తెలిసినదికొంత, తెలియనిదికొంత, తలయు, తోకయు లేనివిషయము చెప్పి యనవసరముగ లేనిపోని చిక్కులలో బడుట మంచిదికాదని నాయుద్దేశ్యము.

నీవు చెప్పినదియు కొంతవరకు నిజమే.

నాయుద్దేశమును మీా కెరింగించితిని. హత్య యొక్క వివరములు, స్థలము మొదలగునవి బాగుగ యెరింగించినచో పరిశోధకులు నిముసములమీాద కేసును పట్టగిలరు. కాని నీకు తెలిసిన విషయముల నెరింగించుట వలన అనవసరముగ చాల కష్టములు కలుగునని నాకు తోచుచున్నది.

ఆ హంతకుని వదలుట నాకిష్టము లేదు.

మనము వదలినను వదలకపోయినను హత్యగావించిన యాతడీ సరికి పారిపోయియే యుండును. అందులకు సందియ ముండదు కాని ఆత దేకారణముననో నిన్ను చంపలేదు.

ఈ ఉద్దేశ్యమే నాకుకూడ కలిగినది. బండి ఇంతలో యాగినది. మేమిరువురము బండిదిగితిమి.

ఇది ఠాణాయా? అని నేనంటిని.

అవును అని పోలీసు భటుడు నా కరముబట్టుకొని నడువ సాగెను.

రెండు నిమిషములట్లు నడచి యాగితిమి.

"ఏమి, విశేషము లేవైనకలవా?" అని నాకు వినుపించెను.

"ఈతడు రెండుకూనీలు జరిగినట్లు చెప్పుచున్నాడు" అని పోలీసు భటుడనెను.

"రెండుకూనీలా? ఆయన నిక్కడ కూర్చుండ బెట్టుము" అని యినస్పెక్టరత్యాతురతతో ననెను.

పోలీసు భటుడు ముందున కొక కుర్చీ లాగి నన్నందు కూర్చుండ జేసెను.

ఏమండీ! రెండుహత్యలు జరిగినవా? చంపబడినది స్త్రీలా పురుషులా? అని పోలీసు కర్మాచారి నన్ను ప్రశ్నించెను.

ఒక స్త్రీయును ఒక పురుషుడును చంపబడిరి.

వారిరువురి వయస్సెంతయుండునో చెప్పగలరా?

ఇరు వురును యవ్వను లనుకొందును.

హత్య యెక్కడ జరిగినది.?

నేను నాకిదియంతయు దెలియదని చెప్ప నుపక్రమించుచుండ, పోలీసుభటుడు-

'ఆ కూనీ జరిగిన వీధిగాని యిల్లుగాని యీాయనకు తెలియదట. పాపమీాయన అంధుడు' అని యినస్పెక్టరున కెరించెను. తరువాత నేనుకూడ-

అందులకే యింత చిక్కులు పడవలసి వచ్చినది. నే నంధుడను. అందువలన మీ కావీథినంగతి కాని గృహ బాహ్యాకారముగాని తెలుపజాల కున్నాను.అంటిని.

అటులైన చాలకష్టమే— మీ తలకు కట్టుకట్టబడిన దేమి?

నే నాతనికి దాని యుదంత మంతయు నెరింగించి నన్నురక్షించిన యువతి సంగతి నాతని కెరింగించుచు ఆమె హస్తమునకు వింతగాజులున్నవి అంటిని,

దానివలన నెట్లు గుర్తించుట! అటుపై మీ జేబులోని వస్తువులుగాని పైకముగాని పోయినవా?

అంతట నేను నా జేబులు తడమితిని. బయలుదేరునప్పుడు రెండు యేబదిరూపాయల నోట్లును, రెండు రూపాయి నాణెములును కొంచము చిల్లరయు జేబులో వేసికొంటిని, అదియంతయు నట్టులే యున్నది. పాపమా హత్యగావింపబడిన యువకుని దగ్గరనుండి తీసికొనిన బంగారు పెన్సిలును విచిత్రమైన బొత్తమును నాకు జేబులోకూడ కానుపించెను.అవి యిప్పుడీ యినస్పెక్టరున కిచ్చిన నాపైన తప్పక నాతడు అనుమానించును. అటుపై దానినే నాదగ్గర నుంచుకొనినచో ముందుముందు హత్యగావింప బడిన వానిని తెలిసికొనుటలో సహాయముగనుండువచ్చునని తలచి వాటి సంగతి వాని కెరింగింపనైతిని.

నే నెరిగిన దానినంతటిని ఇనస్పెక్టరు "దానినంతయు బట్టిచూడ హత్యగావింపబడిన స్త్రీయును పురుషుడును యేదియో యొక విషయములో సంబంధము కలిగి యున్నట్లు తోచుచున్నది. గృహమందెవ్వరైన దెబ్బలాడిన సవ్వడి వినబడలేదా? అని ప్రశ్నించెను.

ఎవ్వరును గట్టిగనైనమాటలాడలేదు. మొదట నాకొక స్త్రీ యొక్క యరపు వినబడినవి. తరువాత 'ఆమె నెందులకు చంపితివి' అని వినబడినది. అంతకుమించిన శబ్దములుకాని వాక్యములు కాని నా చెవుల బడలేదు.

సరే మొదటిహత్య విషయమై ప్రశ్నించిన యాతడే చంపబడియుండునని మీరు తలచెదరా?

నేనింత వరకా విషయమునే యాలోచింపలేదు. ప్రస్తుత మటులనే తోచుచున్నది.

ప్రథమ హత్యను కప్పిపుచ్చుటకే రెండవ హత్యగావింపబడినది. అందులకు సందేహము లేదు.

అటులైన నన్నేల జీవములతో విడచిరి?

మిమ్మొ విడచుట కేవియో కారణ ముండునని నేను తలచెదను. దాని విషయమై ముందాలోచింతము.

ఇప్పుడు మనము చేయునదేమి?

చేయ వలసినది చాలాకలదు. ఈకేసు విషయమైన సంగతులన్నిటిని ప్రోగుచేయ వలయును. అది తొందరమీాద నగునది కాదని నానమ్మకము. కాని, యింకను మీా కైమైన సంగతులు తెలియునా?

నాకు తెలిసిన దానినంతటిని నీ కెరింగించితిని.

కొంతవరకాతడు నాతో మాట్లాడ లేదు. ఆసమయమున నాతని కలము చప్పుడెక్కువగయుండెను. తరువాత—

''ఈ కాగితముమీాద మీా సంతకమును చేయుడు"అనెను.

పోలీసు భటుడా కాగితమును నా ముందుంచి కలమును చేతికందించెను. నేను సంతకమును జేసితిని.

ఇంకమీారు వెళ్లవచ్చును. అని యినస్పెక్టరనెను.

నేను లేచి పదిఅడుగులు వేసితిని. వెంటనే యిరువురువచ్చి నా రెండుహస్తములును బట్టుకొనిరి. ఎవ్వరో నాకు తెలియచాయెను. నేనెంత విదలించుకొనినను లాభములేకపోయెను. నన్ను వారలీడ్చుకొని పోనారంభించిరి. ఏదియెట్లున్నను నాశత్రువులు నన్నెట్లయినను బాధలలో బెట్ట నిశ్చయించిరని మాత్రము నే నూహించితిని.

నేను మరల కనులు తెరచునంత నా హస్తములు బంధింప బడియుండెను. నా ప్రక్క యిరువురు నిలచియుండిరి. నన్ను వారు ముందునకు నడపించుచుండిరి.

మోసము వాటిల్లినదని నే నప్పుడనుకొంటిని. నా ప్రక్కనున్న యిరువురియందొక్కడు నన్నింతవరకును తీసికొనివచ్చిన పోలీసుభటుడే. ఈ విషయమును నేనాతని పాదరక్షల శబ్దమును బట్టి గుర్తించితిని. రెండవవాడు యినస్పెక్టరువలె నటించిన యాతడని నాకానిముసమున తట్టినది. నా సంతకమును వారే కాగితముపై చేయించుకొనిరో నాకు తోచలేదు. నా కేలనో మనమున భయము జనించెను. ఈ దుర్మార్గులేలనో నన్ను తమహస్తముల నుంచుకొన దలచిరని నిశ్చయించితిని. నా కొక్కమారుగ కోపమువచ్చెను. పండ్లు పటపట కొరుకుచు నొకమారు నన్ను పట్టుకొని నడపించుచున్న వారల విదలించితిని. వారిరువురును మాటలాడనైనలేదు. నావిదలింపునకు ప్రత్యుత్తరముగ నన్నువారు ముందున కొక్కమారు గట్టిగ త్రోసిరి.

నాప్రక్క యిరువురును మాయమైరి. నేనున్న ప్రదేశమంతయును దుర్గంధయుతమైయుండెను. భూమియంతయును చమ్మగిలి యుండెను. ప్రక్కనేదియో నీటిపారుదల శబ్దము వినబడెను. అంత నేనొంత యాలోచించి నేనున్న ప్రదేశమందలి దుర్గంధమునుబట్టి ప్రక్క నీటి శబ్దము కూవమునదిదై యుండునని నిశ్చయించుకొంటిని.

ఇంతలో నేదియో హస్తము నాతలపై వ్రాలెను. అది మృదువుగనుండెను. నాదగ్గర మరల మాలతీ పరిమళ మొకక్షణము వైచెను. హస్తమును చేతితో తాకితిని. నాకు గాజులు తగిలినవి. అది నన్నొకమారు రక్షించిన స్త్రీ హస్తము!

మొదట నేనాశ్చర్య నిమగ్నుడనైన నేనేమియు మాట్లాడలేకపోతిని. తరువాత ఆమెను నేనున్న తావెరింగింపుమని బ్రతిమాలితిని. ఆమెయొక పెద్ద నిట్టూర్పు విడచెను. కాని, నే నెన్నిమారులు ప్రశ్నించినను ఆమె ప్రత్యుత్తరమియ లేదు.

నిముస నిముసమునకును మాయ యెక్కుడు కాజొచ్చెను!

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురుమొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. మీ మీ గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. సూక్ష్మమార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాబివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# బాలగీతాలు.

## బాలచంద్రుడు.

(శ్రీ చింతాదీక్షితులు, యల్. టి., శతావధాని శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి).

పరులపదధూళికై తనశిరమువంచి
యుర్వివేయేండ్లు జీవించి యుంటకంటె
పావనంబైన పౌరుషప్రతిభతోడ
బ్రతికినంజాలు నొక్క యర్ధక్షణంబు.

ఈ విశాలప్రపంచాన నింతదనుక
నెందరో పుట్టి గతియించిరేమిఫలము
వీరులగువారలే నాటివారలైన
శాశ్వతులువారె కీర్తి రాజ్యమున నెపుడు.

శత్రువుల గుండెలవియ దేశంబుకొరకు
ఘోరముగబోరి పల్నాటివీరుడైన
బాలచంద్రుడు తన యెలప్రాయమందె
స్వర్గమునకేగి యెన్నేండ్లో జరిగిపోయె.

నాటి పల్నాటి వీరు డొనర్చినట్టి
వేడినెత్తుటిమడుగు లానాడెయింకె
అతనిచే గూలినట్టి యోధాళితనువు
లవనిగర్భంబులోనాడె యైక్యమయ్యె.

పాడువడె నాటి పల్నాటి పౌరుషంబు;
చెలగె నావీరు విక్రమ చిహ్నలెల్ల;
గాని యీనాటికినిగూడ వాని యశము
పులకరింపగజేయు నాంధ్రులయెడల్ల.

వీరుడగు బాలచంద్రుని విక్రమంబు
వేడ్క నా నాడు జూచి పవిత్రమైన
నాగులేరిప్పుడును పలనాటియందు
నా యమృతశౌర్య గీతము నాలపించు.

వీరుడగు బాలకుం డుద్భవించినట్టి
వెలమకులమెల్ల విఖ్యాతి వెలయుచుండె
నతని పదధూళిచే ధన్యమైనయట్టి
వీరమేడపి లోకైక విదితమయ్యె

అతని తలిదండ్రులై యెంతో యశముగనిరి
బ్రహ్మనాయుడు, నైతమాంబయు ధరిత్రి
ఖిలముగాకెవ్వటికిని వీరులసమాధి
శౌర్యకుసుముల ధర్మవాసనల జిమ్ము.

(గీతామంజరి ౫ వ భాగమునుండి).

# నవ్వు పువ్వులు

ఒక పల్లెటూరులో అవ్వ ఒకఆమె వుంది. ఆమె పెంచే పెద్దకోడి ఉదయం మూడుగంటలకు కూసేది. ఆ కూతవిని గ్రామస్థులంతా లేచి నిత్యకృత్యాలు నిర్వర్తించుకొని అవ్వ యింటనున్న కుంపటిలో నుంచి నిప్పు



పట్టుకువెళ్లి పొయ్యి రాజవేసుకోవడ మామూలు. కొన్నాళ్లకు ఆమెకు గ్రామస్థులమీద కోపంవచ్చింది. అందువల్ల తనకోడిని కుంపటిని తీసుకుని ఆ గ్రామం విడిచి ప్రక్క గ్రామానికి దారిమధ్యనున్న అడవికి వెళ్లిపోయి కూర్చుంది. ఆగ్రామస్థులు సూర్యోదయం సంగతి తెలుసుకోకుండా నిద్రపోయి, నిప్పులేక పోవడముచేత అన్నం వండుకోకుండా మలమల మాడిపోతారని ఆమె ఉద్దేశం. అందువల్ల దారిపోయే వాళ్లని చూచి ''గ్రామస్థులు లేచి మసులుతూ అన్నం వండుకుంటున్నారా'' అని అడిగింది. బాటసారులు యీ ప్రశ్నకు కారణం తెలియని కారణంచేత అంతా సరిగానే వుంది అన్నారు. ''అయ్యో తెలివితక్కువ నాలోనేవుంది, ఎంతపొరపాటు'' అంటూ ముసల్మి తట్టబుట్ట చంకనుబెట్టుకొని గ్రామానికి వచ్చిచేరుకుంది.

* * * *

రామారావు (కొండ ప్రాంతాలకు వెళ్లి) వర్షం కురుస్తున్నప్పుడు మీ రేం చేస్తారు?

కొండవాడు:—కురవనిస్తాము.

* * * *

సీతమ్మ:—మీ యింటి రాత్రి కాపలాదారు నిద్రపోతాడంటావే, అటువంటి వాడు వుండి యేం ప్రయోజనం? నేనైతే వెంటనే మాన్పించి వేస్తాను.

పార్వతి:—అలాగుకాదు. మెలకువగా వున్నప్పటికంటె నిద్రపోతూ వున్నప్పుడే అతను యెక్కువ శబ్దంచేస్తాడు.

ఒక గ్రామస్థుడు పట్నానికి వచ్చి ఒక యింటిముందు నిలుచోని ఆగుమ్మం




"మీాద గంటకొట్టు" అని వ్రాయబడి వుండడము చూచి వేలుబెట్టి గంటను వాయించాడు. లోపలి నుంచి నాగరికపు పద్ధతులను సింగారించుకొన్న వాడు బయటకువచ్చి "ఎందుకు వాయించావు గంట అన్నాడు?"

"ఏమీా లేదు, అక్కడ అలాగు వ్రాసివుంది" అన్నాడు గ్రామవాసి.

"అదే చెప్పు, నీవు పల్లెటూరి వాడివి, పశువులమధ్య మేకలమధ్య జీవించే నీకు యింతకన్న యెక్కువ యేం తెలుస్తుంది!"

"ఔను, నిజమే; మేము ప్రకృతి మధ్య నివసించేవాళ్లమె; నాకు యేమి తెలియదు కాని పట్నాల్లో గంట కొట్టేసరికల్లా కోతి బయటకు వస్తుంది అని యిప్పుడే తెలిసింది."

* * * * * *

ఒక కుర్రవాడు జమీాందారుగారి తోటచెరువులో స్నానంచేసి బయటకు వస్తుండగా సేవకుడు అతన్ని పట్టుకున్నాడు.

సేవకుడు:—ఈ చెరువులో "స్నానం చెయ్యరాదు" అనిన ఆబోర్డుచూడ లేదా?

కుర్రవాడు:—చూచాను.

సేవకుడు:—చూచే స్నానం చేశావా?

కుర్రవాడు:—నేను ఈతకొట్టాను కాని స్నానంచెయ్యలేదే!

* * * *

కర్మాచారి:-(ఓడకడ ప్రయాణికునిచూచి) ఏమండి మీా ప్రయాణానుమతి పత్రం(Passport)లోని ఫోటోబట్టిచూస్తే మీాకు బట్టతల వుండాలి. ఈ Pass కల్పితము కృత్రిమము.

ప్రయాణీకుడు:— పాస్‌పోర్టు కృత్రిమ మైందికాను, నా చలివిడిగుండుమీాద నున్న వెంట్రుకలే కృత్రిమమైనవి.

# నీతినిధి.

కలిగి దానమివ్వ గానని వారును
కలిగి తినక చాల గ్రాగువారు
కలిమి నెచట జూడగానక చెడుదురు
విశ్వదాభిరామ వినుర వేమ.

కోపమునను నరకకూపము జెందును
కోపమునను గుణముకొంచెమగును
కోపమునను బ్రతుకు కొంచెమై పోవును
విశ్వదాభిరామ వినుర వేమ.

దాచిన ధనమున దానును గొడుకును
వాంఛపడుటె గాని వట్టి భ్రమలు
భాగ్యహీనునకును ఫలము లభించునా
విశ్వదాభిరామ వినుర వేమ.

ఇంతి తనదు పేరు నెల్లకాలంబును
ప్రజలు దలచునట్టి ప్రతిభ గాంచె
నింతికి పతిభక్తి నెంతనవచ్చును
విశ్వదాభిరామ వినుర వేమ.

అన్నమడుగనతని కన్నంబు బెట్టిన
బార వేయు, దానఫలితమేమి?
ధనికునకు నొసంగు దానంబునటువలె
విశ్వదాభిరామ వినుర వేమ.

ఆకలన్నవాని కన్నంబు బెట్టితే
హారున కర్పితంబు నారగించు,
ధన విహీనున కిడు దానంబు నటువలె
విశ్వదాభిరామ వినుర వేమ.

కానివానితోడ గలసివర్తించెనా
హానివచ్చు నెంతవానికైన
తాటిక్రింద బాలు త్రాగినచందమా
విశ్వదాభిరామ వినుర వేమ.

ధార్మికునకుగాని ధర్మంబుగనరాదు,
కష్టజీవుల కెట్లు గానబడును?
నీట జొరక లోతు నిజముగా దెలియదు
విశ్వదాభిరామ వినుర వేమ.

దానమడుగువాడు ధరలోన నధముండు
దానమడుగ దేని దైవసముడు
దాన మీనివాడె ధన్యుండు కాడయా
విశ్వదాభిరామ వినుర వేమ.

మాల మాలగాడు మహిమీద నేప్రొద్దు
మాటదిరుగువాడు మాలగాక;
వాని మాలయన్నవాడెపో పెనుమాల
విశ్వదాభిరామ వినుర వేమ.

మొదటనాసబెట్టి తుద లేదుపొమ్మన్న
పరమలోభులైన పాపులకును
వారి యుసురుదాకి వగ చెడిపోవరా
విశ్వదాభిరామ వినుర వేమ.

తుంటవింటివాని తూపులఘాతకు
మింటమంట నడుమ మిడుక దరమె
ఇంటియాలువిడచి యెట్లుండవచ్చురా
విశ్వదాభిరామ వినుర వేమ.

# ప్రపంచ విచిత్ర వార్తలు.

న్యూయార్కు నగరమందలి స్త్రీల ఖైదులో ప్రస్తుతము 1,150 మంది శిక్షింపబడిన స్త్రీలున్నారు.

* * *

చక్కని స్త్రీల యందమంతయు సరియైన ముక్కు, గడ్డములమీదనే యాధారపడియుండు నని ప్రకటింపబడినది.

♦ ♦ ♦

చేప లన్నింటిలోనను గండుమీనుచేపయే ఆహారమునకు ప్రశస్తమైనదిగ ప్రపంచమందన్ని దేశములందును తలంప బడుచున్నది.

♦ ♦ ♦

వత్సరమునకు 15,000,000 ల పౌనులు విలువ చేయు చేపలను ఇంగ్లాండు దేశీయులు తినుచున్నారని ఆదేశపు ఆరోగ్యశాఖాధికారి ప్రచురించి యున్నాడు.

♦ ♦ ♦

ఫ్రాంసు దేశములో ఒక యువకుడు సాధారణమైన పోస్టుకార్డుమీద 5,100 ల మాటలు వ్రాసియున్నాడు. ఇదివరకు మరియొకడు 3,205 మాటలు వ్రాసియుండెను.

♦ ♦ ♦

దక్షిణాఫ్రికా దక్షిణ అమెరికా దేశముల మధ్య నున్న అట్లాంటిక్ మహా సముద్రమున మూడు పర్వత పంక్తులున్నవి. ఈ పర్వతములలో కొన్ని 13,000 అడుగుల యెత్తున్నవి.

* * *

ఫ్రాంసు దేశములో కొన్ని రైళ్లయందు "వైర్లెస్" యంత్రములు అమర్చబడియున్నవి; అందువలన ప్రయాణీకులు ప్రయాణ మొనరించుచుండగనే సంగీతము నాలించుచుండ వచ్చును.

♦ ♦ ♦ ♦

మనదేశములో పెరుగుచున్నటులే యితరదేశములలో కూడ నిరుద్యోగ సమస్య అపరిమితముగ పెరిగిపోవుచున్నది. ఇటలీలో 372,263, జర్మనీ 2,786,912, ఫ్రాంసు 11,510, రష్యా 1,235,600, మందియు నిరుద్యోగులున్నారు.

♦ ♦ ♦

ఇంగ్లాండు దేశములో అందమగు వితంతువులను వివాహమాడ గోరు పురుషుల సంఖ్య యెక్కువయైన కారణమున దేశమందలి అందమగు వితంతువు లా దేశమున అపురూపమైనారు. ఇందువలన వివాహముకాని కన్యలసంఖ్య పెచ్చుపెరిగి యుండవచ్చును,

♦ ♦ ♦

ఇంగ్లండు నందలి ఒక విధమగు ఈగలు పశువుల వెంట్రుకలలో గ్రుడ్లుపెట్టి పొదిగి పిల్లలను చేయును. ఇవి నివసించుటవలన వాటిచర్మములు తూట్లు పడుచున్నవి. ఈ ఈగలవలన వత్సరమునకు పదిలక్షల పౌనుల నష్టము వచ్చుచున్నటులుగ అంచనా వేయబడినది.

♦ ♦ ♦

జర్మనీదేశములో బ్రహ్మాండమగు వాయు విమానము నిర్మింపబడుచున్నది. పది సాధారణపు విమా

నముల పరిమాణమున కన్న యీ విమానపు పరిమాణమెక్కువ. ఇందు టెలిఫోను, టెలిగ్రాపు మందిరములు గలవు. సాధారణపు విమానములకు వలె ఈ విమానమును ఒక్కడే నడుపక కొంతమంది నడపెదరు. ఇందు వెయ్యిమంది కూరుచుండ వచ్చును.

♦ ♦ ♦

భూమిలో సొరంగములందు రైళ్లు నడచుట మనదేశమున లేకపోయినను, ఇంగ్లండు జర్మనీ దేశముల యందీ పద్ధతి అయోమార్గములున్నవి. ఈ సొరంగములందుపోవు బండ్లకు ఉక్కుచక్రములుండుటచేత యెక్కువశబ్దమగుచుండుటచే పరిశోధకులు పలుప్రయత్నములను సాగించి కడకు కర్రచక్రముల నమర్చుట వలన శబ్దము తగ్గగలదని నిర్ణయించిరి. అందువలన ఇంగ్లండులో సొరంగములందు పోవురైళ్లు కొన్నింటికి కర్రచక్రము లమర్చి నడుపబడుచున్నవి.

* * *

మాటలాడు ఫిలుములు వచ్చినవెంటనే లండను నగరమందలి చెవిటివారు యిదియెంత మాత్రమును పనికి రాదని అల్లరి చేసిరి. అందువలన టాకీయంత్రమునకు సమీపముగ తీగల నమర్చి టెలిఫోను వంటి యంత్రములను కుర్చీల కమర్చి చెవిటివారలు "టాకీలను" వినుటకు తగిన యేర్పాటులు చేసియున్నారు. ఇతరులవలెనే వారుకూడ నేడు ఇంగ్లాండులో టాకీఫిలిములను వినుచున్నారు.

♦ ♦ ♦

ఇంతవరకును మన దేశములో హిందీ, గుజరాతీ, ద్రావిడ టైపు యంత్రములు తయారుచేయబడి వాడుకలోనికి కొనిరాబడియున్నవి. ఈ మధ్యనే పండాలై గారను కేరళ రాష్ట్రీయులు, కేరళభాష యందు టైపు యంత్రము తయారుచేయ బడుటకు అవసరమగు Key Board ను తయారుచేసి ఒక ఇంగ్లీషు కంపెనీ ద్వారా దానిని లాభదాయకమగు విధమున తయారుచేయుటకు గాను అమెరికాకు పంపియుండిరని తెలియుచున్నది. తెలుగు టైపు యంత్రమునకు ప్రయత్నములు జరుగుచున్నవని వినికిడి కాని యింకను మొనదేరి యుండలేదు.

* * * *

రష్యాప్రభుత్వమువారు క్రొత్త నాణెములను నోట్లను ముద్రించవలయునని నిశ్చయించి నాణెములమీద - కనుల కష్టముల చాయగల సుందర వదనమును ముద్రింప వలయునని నిశ్చయించిరి. ప్రభుత్వాధికారులట్టి వదనమునకై ప్రయత్నించి విఫల మనోరథులై కడకు కొంతమంది కళానిపుణులకీ పని నొప్పజెప్పిరి. వారు చాల ప్రదేశములను తిరిగి నూరుమంది యువతుల చిత్రములను కైకొనిరి. ఒకనాడొక చిత్రకారుడు మాస్కో నగరమందలి సందులలో పోవుచుండగ కనులను విశారచ్ఛాయలు గల యువతి కానుపించెను. ఆమెనుపిలచి తన పనిని తెలిపి, మరునాడా చిత్రకారుడా మిగత మిత్రులతో వచ్చి ఆమె వదనము నాణెములమీద కనుపించునని నిర్ణయించుకొని ఛాయాచిత్రములను ప్రభుత్వమున కందజేసెను. ప్రభుత్వమా చిత్రము నామోదించి నాణెములపై ఆవదనమును ముద్రించెను.

ఎసెంబ్లీ సభ్యులు, శారదా శాసన వ్యతిరేక ప్రచారము, సనాతనధర్మ సభ కార్య నిర్వాహక సభ్యులు ఎం. కె. అచార్య గారు ఈ మధ్య సిమ్లా నగరములో సమావేశమైన ఎసంబ్లీ సమావేశమునకేగి పదిమంది మిత్రులమధ్య నున్న సమయమున తంతి వార్తాహారుడొకడు ఒక కాగితపు కవరు అందించెను. దాని నాయన విప్పిచూడగ అందు స్త్రీలు ధరించెడి రెండు గాజులుండెను. శ్రీ ఆచార్యగారు కుపితులైరి.

# దేశీయ వార్తలు.

## ఆంధ్రరాష్ట్రము.

గుంటూరులో గాంధీటోపీధారులు శిక్షింపబడుచున్నారు. వరుసగ కొందరీశిక్షకు పాత్రమగుటకుగాను గాంధీటోపీలను ధరించుచున్నారు.

♦ ♦ ♦

గత నెల 23-వ తేదీన నెల్లూరు కాంగ్రెస్ కార్యాలయము పోలీసులచే సోదాచేయబడినది. కార్యాలయమందలి సామగ్రి పోలీసులు తమవశము గావించుకొనిరి.

♦ ♦ ♦

ప్రత్తి, వరిపంటలను యెక్కువగా పండించుచుండిన రాయలసీమ యిటీవల వేరుశెనగ పంటవైపునకుమళ్లెను. అందు ధర చెడియుండుటచే చాలనష్టము వచ్చుచున్నదని తెలియుచున్నది.

♦ ♦ ♦

జూలై నెల 17-వ తేదీన బెజవాడ నగర కాంగ్రెస్ సంఘ కార్యాలయముయొక్క తాళము బ్రద్దలుకొట్టి పోలీసులందు ప్రవేశించి అందుగల రికార్డులు, బల్లలు, జాతీయనాయకుల పటములు మున్నగువాటినన్నింటిని తీసికొని పోయిరి.

♦ ♦ ♦

ఆగష్టు కడపటి వారములో ద్వారపూడి నగరమున జరుగులాగున ప్రచురింపబడియున్నది ఆల్ ఇండియా విశ్వకర్మను లిబరల్ ఫెడరేషన్ యొక్క రాష్ట్రీయ సమావేశము కేవలము స్వార్థపరులగుకొందరికి నామినేషన్ యిప్పించవలెనని తీర్మానించుటకై యేర్పాటుచేయబడుచున్నదనియు, అందువలననే మంత్రివర్గమువారిని ఆహ్వానింప నిశ్చయింపబడినదనియు ఆసంఘీయులనేకులు వ్రాయుచున్నారు.

జూలై నెల 5-వ తేదీన గోదావరినది బ్రహ్మాండమగు వేగముతో వరదలై ప్రవహించినది, ఊబలంక,ఏటి గట్టు తెగకుండ చేయవలెనని ప్రయత్నములు జరిగినవికాని లాభములేకపోయెను. కోమరు రాజులంక, రావులపాలెం, ఊబలంక, కొత్తపేట, వాడపాలెం గ్రామములు మునిగిపోయినవి. పల్లములలోగల ఇండ్లు కూలిపోయినవి. లొల్ల నుండి ముక్కామలవరకుగల రోడ్లు గండ్లుపడిపోయెను. కట్టగుడ్డయు, తినతిండియు, నిలువనీడయు లేనివారిసంఖ్య అపారమైనది. మొత్తముమీద ఆయా గ్రామములకు చెందిన పొలములు నీటమునిగినవి. పశుగణము చాలమరణించినది. రాజోలు అమలాపురం తాలూకాల కీవరదలవలన యెక్కువ నష్టముకలిగినది.

♦ ♦ ♦

ప్రస్తుత ముత్పత్తియగుచున్న ఖద్దరు సరిపోని కారణమున ఉత్సాహముగల కొందరు యువకులు యిటీవల గ్రామములకేగి రాటములను బెట్టించి నూలుతీయించి బట్టలనేయించి అమ్మకమునకు ముందు, పరిశీలించి శుద్ధఖద్దరని శిఫారసుచేయు చరఖాసంఘమువారి మొహారును వేయవలసినదిగ ఆంధ్రరాష్ట్రమందలి చరఖాసంఘకేంద్ర కార్యాలయమునకు వ్రాయగ అక్టోబరు మాసమునగాని యీలోపుగ మేము మాయంగీకార మీయజాలమని కార్యలయమువారు వ్రాశిరని తెలియుచున్నది. ఇటులు యువకులకు అర్థములేనికారణములపై నిరుత్సాహము కలిగించునెడల ఆంధ్ర శాఖోద్యోగులమీద అనుమాన ముదయింపగలదని చాలమంది అనుకొనుచున్నారు.

## ఇతర రాష్ట్రములు.

చిటగాంగ్ తిరుగుబాటుదారుల కేసు గత నెల 24-వ తేదీన ప్రారంభమైనది.

♦ ♦ ♦

బొంబాయిలో పికెటింగ్ తీవ్రముగ సాగుచున్నది. వాలంటీర్లు వరుసగ జయిలునకంపబడుచున్నారు.

♦ ♦ ♦

బరంపురంలో దైనికానుబంధములతో సాగింపబడుచున్న "కళింగ" పత్రిక ప్రెస్ అర్డినెన్సుకు లోనై ఆగిపోయినది.

♦ ♦ ♦

జూలై నెల 23, 24 తేదీలందు సప్రూ జయకర్‌గార్లు సంధివిషయమై చెరసాలయందున్న శ్రీ గాంధీ మహాత్మునితో సంభాషించిరి.

♦ ♦ ♦

కడలూరు జయిలునందున్న ఆంధ్రనాయకులందరును ఆరోగ్యముగనె యున్నట్లు యిటీవల అటకేగిన కొందరు ఆంధ్రమిత్రులవలన తెలియుచున్నది.

♦ ♦ ♦

సింధునది విపరీతమగు తీవ్రతతో ప్రవహించుచున్న కారణమున అనేకచోటులందు గట్టుతెగిపోయెను. శిఖర్‌పూర్ నగరము ప్రమాదావస్థయందున్నదని ప్రచురింపబడినది.

♦ ♦ ♦

బొంబాయి నగరమందలి కల్లుపాటలు పాడుటకై చాలతక్కువమంది వచ్చియుండిరి, ఇదివరకు వచ్చిన రెండుకోట్ల రూపాయల నష్టముగాక యింకనుయెక్కువనష్ట మారాష్ట్రమునకు రానున్నది.

కలకత్తానగరమున విదేశవస్త్ర బహిష్కరణము తీవ్రముగ సాగుటవలన లాటీదెబ్బలు తినినవారి సంఖ్య యెక్కువైనది. అందువలన జాతీయవైద్యాలయములు నగరమున పలుతావులందు నెలకొల్పబడెను.

♦ ♦ ♦

జూలై 17 వ తేదీ గురువారము సాయంత్రము డాక్టరు నాయరు వర్ధంతి త్యాగరాయస్మారకభవనమున సాగింపబడినది. డాక్టర్. నాయర్‌గారు సరియగు బ్రాహ్మణేతర పక్షమును స్థాపించిన ఆదిపురుషులు.

♦ ♦ ♦

వెల్లూరునందలి స్త్రీల - జెయిలులో 403 ఖైదీలున్నారు. మొత్తములో 42 మంది రాజకీయ బందీలు. ప్రస్తుత జాతీయవాతావరణమునుబట్టి జయిలు త్వరలోననె నిండిపోగలదని జైలు అధికారులు భయమందుచున్నారు.

♦ ♦ ♦

మదరాసునందలి కీల్పాకులోని మంటపము రోడునందు శ్రీమతి యామినీ పూర్ణతిలకమ్మగారి యాజమాన్యమున సాగింపబడుచున్న హిందూ యువతి శరణాలయమువారి నివేదిక మాకార్యాలయముచేరియున్నది. పతితస్త్రీలను తత్సంఘబాలికలను ఉద్ధరించుటయే ప్రధానోద్దేశముగగల యీ సంస్థకు ప్రజలయొక్క సహాయమెంతయు అవసరము. ఈ సంస్థయాజమాన్యముననే సాగింపబడుచున్న శ్రీ భారతజాతీయ కన్యా మహావిద్యాలయమందు యిరువదిమంది బాలికలు చదువుచున్నట్లును, రాటము, మగ్గము నెలకొల్ప బడినట్లును తెలియుచున్నది. బాలికలకు సంగీతము, కుట్టుపని మున్నగు కళలుకూడ కరుపబడు నెడల నెంతయు బాగుగనుండును. ఈసంస్థ దినదినాభివృద్ధి నందుగాక.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

# రతీమన్మథులవలె మీరుకూడ యేల

# సుఖముగ జీవింపరాదు?

## శా స్త్రా ను కూ ల మ గు సం సా ర జీ వ న ము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన అవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును శ్రద్ధగా పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యాగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారిశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుగాని కానవచ్చుటలేదు, నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయ వలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల

# రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొలుకురీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును,

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

రెండు గ్రంథములు ఒకేసారి కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

## ఆపదనుండి రక్షించునది!
## అందరిని యాదరించునది!!

సుప్రసిధ ద్రవిడ గ్రంథకర్తయగు మూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళశరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రు. **1-4-0**. ఆనందబోధిని చందాదారులకు రు. **1-0-0**.

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహా పాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినెదినే క్రొత్త మాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రికమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కాన నా మోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయు మోసకార్యములెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదిగాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నది.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

# నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొన నిచ్చగలదా?

అట్లైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించుచున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియే గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోననే అలవాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథమందు ఆంగ్ల కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

రెండు పుస్తకము లొకేమారు తెప్పించుకొనుచో పోస్టేజి మేమే భరింతుము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

# హస్తరేఖాశాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంధముచేత ఆయుస్సు, వివాహాలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము. సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను. విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.

## అహల్య అను అత్యద్భుతమగు నవల.

ఇదిభారతదేశ పతివ్రతాశిరోమణియైన యాహల్య యొక్క పుణ్యచరిత్రము ఎల్లవారును సులభముగా చదువుకొనఁదగినరీతిని మృదుమధురములై ముద్దులొలుకుమాటలలో నూతనముగా వ్రాయబడినది మంచి కాగితములపైనచ్చొత్తించి విక్రయమునకు సిద్ధముగా యున్నది. ధర రూ. 1 0 0

## పంచపాండవుల వనవాసము.

ఇది శ్రీమహాభారతమందలి యారణ్యపర్వమునగల కథననుసరించి వ్రాయబడినవి. ఇందు వైశంపాయనుండు జనమేజయునకు పాండవు లరణ్యవాసమును సూర్యవనము, రామఋషివనము, మృగమహాఋషివనము మొదలుగాగల 12 వనములయందు జరిగిన కథలు గలవు. ధర రూ. 0 8 0

## శ్రీ నానాజీవ వాదకట్టళై

శ్రీ నానాజీవ వాదకట్టళై అను శ్రీ నానాజీవ వాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిరూపము, జీవుల నిరూపణములు, కర్మేంద్రియముల స్వభావములు, తత్వముల క్రియలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 3 అణాలు.

## దాంపత్య రహస్యములు.

ఇంతవఱకును ఇంతటియుత్కృష్ట గ్రంథము వెలువడియుండలేదు. దంపతీయువకులందరును ఈ యద్భుత గ్రంథమును చదువవలయును. ప్రేమయననేమి; యువతిని యువకుడును, యువకుని యువతియు ప్రేమించుటయెట్లు ? దేశదేశములయందలి వ్యభిచారము, స్త్రీపురుషులయొక్క రహస్యాంగములు, వానినుపయోగించు విధానములు, పడకగదిలో స్త్రీపురుషు లెట్లువర్తింపవలయును, సంభోగముయొక్క యుద్దేశములు, రతిరహస్యములు, సంభోగ సుఖములు ననుభవించినను గర్భములు రాకుండునట్లు చేయుటకుగల విధానములు, మార్గములు, అందుకై కట్టవస్తువు లుపయోగించవలయును, ప్రసవస్త్రీలు కాపాడుటెట్లు, బిడ్డల బెంచుటెట్లు, గ్రంథములో ముచ్చటింపబడిన అంశముల విషయ సూచికయే చిన్న అక్షరములలో నాలుగుపేజీలువచ్చియున్న సమయమున గ్రంథమెట్టిదై యుండనో చదువరులే యూహించుకొనగలరు, విషయము సులభముగ గ్రహించుటకు వీలుగ విచిత్రమయిన 8 చిత్రపటములున్నవి చదువుటకు బహుసొగసుగా యుండును. సుమారు 300 పేజీల గ్రంథరాజము. 1-0-0

శ్రీరామ అశ్వమేధ యాగము

కాళికోబయిండు 2 8 0

శ్రీకృష్ణమిశ్రీయ దశాభుక్తి నిర్ణయము

1 8 0

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

# మిత్రద్రోహము.

ఇదివఱకిట్టి నవల వెలువడలేదు ? ఇది అపరాధాన్వేషకనవల ? తిన్నయింటికే వాసాలెంచు దుష్టుని వలె నొకడు స్నేహితుని మూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడు కాగా తన సౌభాగ్యము లభింపకపోయెగదాయని నగచి తాను ఒకతెనుచంపి ఆ నేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. సిగరెట్టు మూలమున నిజము బయలుపడుట.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

# లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజభక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట" యను వార్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కగా వివరింపఁ బడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యాంగ్లేయులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువరులకు నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనఁకలు దెలియని లీలా మదనమంజరులకు మూగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దప్పినట్లులుండును. "రాజు నాడు వేధించిన దేవుడు నిలిచి వేధించు నను" నీతిని దెలుపు వృత్తాంతము చదివి యెఱుంగఁదగినదే గాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరిన వానికి లోకమంతయు పిశాచమయ"మన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణీరాజును గడ్డి దొంగయని భావించి యనవసరకోప కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన వైభవంబు చూచుటకై లీలా ధరణీరాజులు, వనవసమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్శికరణము చేసిన ప్రయత్నములు చదువరులకు నానందప్రదంబులై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వరిలును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

# యశోధర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కనున్న తోటలో నొక ముసలి యాడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారుండు చోటికే రాజప్రియయు వచ్చుచున్నవారు, ముసలిది నిజముగా నాడుదికాదు. ఆడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురముననుండు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కెను. మిగులసాంతము చదివినగాని యింపలరుచి తెలియదు. వక్రవర్తక పేరు నొకసందేశమునగాని యశోధరవచ్చుచుండ ధీరభీముఁడను నొక దొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కగాఁదెలుపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0-12-0.

# నవనీతారిష్టము.

ధర ప్రతి 1-కి అణాలు 8.

ఈ జ్యోతిషగ్రంథము సులభమాటలతో తాత్పర్యసహితము వ్రాయబడినది. ఇందు రాశిదృష్టి నక్షత్రములు వాటి లక్షణములు సులభముగా తెలుసుకొనవచ్చును.

## మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతిని గానక యతనికెట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుషవేషంబుధరించి వెదకబోవుటయు, నాయా దేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దనబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగా జేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహం బాడిన కన్యలఁ దనమగనికి బెండ్లి చేయుట మొదలగు మనోహరంబులగు కథలతో నిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులేగాక స్త్రీలును దీనింగొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవియెఱుంగ నగును.

గ్లేసు కాగితం ప్రతి 1 కి 0 10 0 తపాలఖర్చులు వేరు

## సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పైపేరుగల క్రొత్తనవలవంటిదాని నిదివఱకెన్నడును జదివియును వినియుఁ నుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నా నేరంబు నన్నదే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్యజనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రుని ద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడు చేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియిదియనుటెందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్దము మొదలగు నీతులను దెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

## జగదేకరంభ.

జగదేకరంభయన నెవరదు జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించునది యని యనుకొనవలదు. ఈ పతివ్రతామతల్లి కథను జదివిచూతురు, సౌందర్యమొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణా శోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచే నిండిన పుస్తకముల మీసోదరీమణులను భార్యలకిచ్చి యేల మొగము ముడువఁ జేసెదరు? ఇందు నెట్టియశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథను సాటిగా జెప్పు నుపకథ లనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాథస చుండును చదువువారలకేగాని ఇతరలకు పట్టిదుము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానందింపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

## అత్తల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

నీతిదాయకమగు నొక ప్రహసనము! వెల ప్రతి 1-కి 0 2 0

ఈ పుస్తకమును వత్తలగువారలు ఆర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి ఫలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమ కోడండ్రను యేరీతిని వేపుకొనితిందురో యాపతుద్ధ లన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములో ముగింపడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన 8 సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గుఱించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి నుపయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు, గతించిన 100 యేండ్లనుండ బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలనువివరించి "ఐరోపాఖండ యుద్ధచరిత్రము" అనుపేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈగ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన ఆఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

గ్లేసు కాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు

# సహదేవశాస్త్రము. వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండువది. అవి తప్పుల తడకలై చదువుటకసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములను చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధముకూలుడ చక్కగా వ్రాయబడియున్నవి,

# మేవాడు పతనము.—(చరిత్రాత్మక నాటకము)

వంగదేశపు కాళిదాసగు ద్విజేంద్రవాలురాయిగారి ప్రసిద్ధ నాటకము యొక్క ఆంధ్రకరణము ఇందు రాజపుత్రుల పౌరుషము, భారతీయుల రాజనీతి, న్యాయవర్తము రాజపాలనా విధనము మున్నగు విషయములు స్త్రీలాదినములందు రాజకీయములందు యెట్టి పాత్రను వహించుచుండెడివారో యిందు పొందుపరుప బడినది ప్రదర్శించుటకిదియెంతయు అనుకూలమైనది, మంచి మైండు నాటకము. వెల. 1-4-0

# సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి.

చింతామణి దేవలోకమునకు చెందిన వజ్రరాజము కాదు. పురాణములయందు చెప్పఁబడిన విశ్వమంగళుని యుంపుడుకత్తెయగు వేశ్యయును గాదు. (చింతామణి) ఈ పెను నవలయందలి నాయక ; రాచకన్నియు; సహజ సౌందర్య సౌభాగ్యములకు పుట్టినిల్లు. విద్యావిశేషములకు రావు తనప్రశ్నావళికి సమాధానమొసగ గలుగు రాకొమరుని తప్ప వేరెవ్వరిని వరింపదను ఘోరశపథము చేసిన ధీరచిత్తయగు యువతీలలామ, సురువేయిమంది రాకొమరుల యమపురికి సంధ్బతరుచ అంపగలిగినవారి కథాకల్పనావిధాన మెంయువి చక్కగ నున్నది. శైలిమృదుమధురము. అత్యతము సంఘటనకు యీనవలారాజమే నిలయము. చదివి చూచిన సర్వము మీకే తెలియును.

1-వ భాగం 1 0 0 2-వ భాగం 1 4 0 రెండుభాగములు ఒకేతూరి కొనువారికి 2 0 0


"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను పలుశాస్త్ర ప్రశ్నలు. | 1-8-0 |
| ,, గ్లేసు కాలికో | 2-0-0 |
| [illegible] రహస్యములు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అండు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇంకను అభ్యాసచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైయిండు | 0-12-0 |
| షర్బతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజు గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| స్త్రీబాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్త్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రవాసనము | 0-6-0 |

| | |
|---|---|
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కిపురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| నవరంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గృహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| వాగడి కూతురు | 0-2-0 |
| రమాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| బట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| శ్రీభక్త విజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| స్వప్నమాలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వైద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణసేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# అమృతసంజీవి లేహ్యము అయఃకాంత భస్మము.

**అనేకులు భుజించి వారివారి మేహరోగములను పోగొట్టుకొని దేహదారుఢ్యముగలిగి ప్రవర్తించునది.**



హిందూదేశమునందు నానారోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజుల యొక్క వ్యాధులను నివర్తిచేసి ఆరోగ్యమును కలుగజేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్పులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల ఔషధములను స్వల్పక్రయమునకు విక్రయించుచున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతపుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పొడులచేతను చేయఁబడిన సిద్ధౌషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము మా లేహ్య భస్మములు సంజీవినంటిది. ఈ దివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈ లేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపువ్వు, గోరోజనం, పచ్చకర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్ కూజాపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లదుగువిత్తులు, సాలామిస్రి, సఫేత్ మిస్రి, భోజతాళ్ మిస్రి, సురంజాన్, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును చేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించునెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమును పోగొట్టి శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరితస్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, శైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పుట, రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, మేహకాక, మేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగచేయును. ఈ ఔషధమును వ్యాధిగలవారే సేవింపవలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతువృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుటయందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్షీణ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియపుష్టి, వాక్చాతుర్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి ద్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునుపడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.
వి. పి. చార్జితో సహా వెల 4-0-0

24 రోజులు ½ మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంత భస్మము
వి. పి. చార్జితో సహా వెల 2-2-0

**విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబుల్లైయర్ వీధి, సౌకారుపేట, మదరాసు.**

**Regd. No. M. 2590.**

టెలిగ్రాఫ్ అడ్రస్. "ఆనందబోధిని" మదరాసు. | టెలిఫోను నెంబరు. 3005 | పోస్టుబాక్సు నెంబరు. 167

కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక

ఆనందబోధిని మాసపత్రిక ప్రతి మాసారంభమునను సరిగ వెలువడు చుండును.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయా ప్రాంతము లందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

**ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటిసంచిక లన్నియుకూడ పంపబడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.**

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము కాకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాసకర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మించకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లనుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించి వ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ్ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండి సకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందాదారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతోయి పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒకనెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జీ చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 ½ పేజీకి—రు. 12-0-0 ¼ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
NO. 6, LAWYER CHINNATHAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.